




Truth of News

RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్: మొఘల్ ఇర్షాద్ బేగ్



IRS PUBLICATIONS

irspublications12@gmail.com



సంపుటి: 01 | అన్నమయ్య జిల్లా | సంచిక : 280 | శనివారం 25 ఏప్రిల్ 2026 | పేజీలు : 8 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi


### హవానాలో కమ్యూనిస్ట్, వర్కర్స్ పార్టీల

# అంతర్జాతీయ సమావేశం

### - ఆగస్టులో నిర్వహించాలని వర్కింగ్ గ్రూపు నిర్ణయం

ఇస్తాంబుల్ - సూర్య వాస్తవం



కమ్యూనిస్ట్, వర్కర్స్ పార్టీల అంతర్జాతీయ సమావేశం ఈ ఏడాది క్యూబా రాజధాని హవానా వేదిక కానుంది. టర్కీలోని ఇస్తాంబుల్‌లో జరిగిన వర్కింగ్ గ్రూపు సమావేశం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. ఆగస్టులో

- మిగతా 2లో..

# ప్రజాస్వామ్యం ఖూనీ

- బిజెపిలోకి ఆప్ రాజ్యసభ పక్షం ఫిరాయింపు
- అశోక్ మిట్టల్, రాఘవ్ చడ్డా సహా ఏడుగురు చేరిక
- మొన్న ఇడి దాడులతో రాజకీయ మార్పు
- పంజాబ్ ఆపరేషన్ కోసమేనన్న కేజ్రీవాల్

2లో





## హుగ్లీ నదిపై మోడీ పడవ ప్రయాణం

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం

శుక్రవారం ప్రధాని మోడీ పశ్చిమ బెంగాల్ కోల్ కతాలోని హుగ్లీ నది(గంగా నది పాయ) పై ఆయన పడవ ప్రయాణం చేశారు. ఈ పయాణంలో ఆయన అందమైన దృశ్యాలను తన కెమెరాతో క్లిక్ మనిపించారు. వీటికి సంబంధించిన ఫొటోలను ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్ లో పోస్టు చేశారు. 'ప్రతి బెంగాలీ హృదయంలో గంగానదికి చాలా ప్రత్యేక స్థానం ఉంది. గంగానది బెంగాల్ ఆత్మగుండా ప్రవహిస్తుంది. ఆమె (గంగానది) దివ్య జలాలు ఒక సమస్త నాగరికత కాలాతీత స్ఫూర్తిని మోసుకెళ్తాయి. ఈ ఉదయం కోల్‌కతాలో గంగా మాతకు కృతజ్ఞతలు తెలిపేందుకు ఒక అవకాశంగా, నేను హుగ్లీ నది ఒడ్డున కొంత సమయం గడిపాను. ఈ సందర్భం గా నేను కష్టపడి పనిచేసే తత్వంగల పడవ నడిపేవారిని, ఉదయాన్నే మార్నింగ్ వాకర్స్ ని కలిసే అవ కాశం నాకు లభించింది- అని ఆయన ఎక్స్ పోస్టులో పేర్కొ న్నారు.. అలాగే ఆయన హుగ్లీ నది వద్ద పశ్చిమ బెంగాల్ అభివృద్ధికి, గొప్ప బెంగాలీ ప్రజల శ్రేయస్సుకు కృషి చేస్తామని చెప్పారు.

# ఈ ఏడాది ఎల్‌నినో ముప్పు...

- పీఎండీఎస్ అస్త్రాన్ని ప్రయోగించాలన్న చంద్రబాబు
- వ్యవసాయ రంగంపై ఉన్నతస్థాయి సమీక్ష
- ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు పీఎండీఎస్ విధానం అమలు
- రైతుల ఆదాయం పెంచడమే లక్ష్యంగా పనిచేయాలని సీఎం ఆదేశం
- రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా మార్చేందుకు ప్రణాళిక
- సాంకేతికత వినియోగంతో రైతులకు మెరుగైన సేవలు
- ఈ ఏడాది 11 లక్షల హెక్టార్లలో ప్రకృతి సేద్యం లక్ష్యం



అమరావతి - సూర్య వాస్తవం

రాష్ట్రంపై ఎల్‌నినో ప్రభావం చూపే అవకాశం ఉందన్న అంచనాల నేపథ్యంలో, దానిని ఎదుర్కొనేందుకు ప్రభుత్వం పటిష్టమైన ముందస్తు చర్యలు చేపట్టింది. వ్యవసాయ రంగంపై ముఖ్యమంత్రి చంద్రబాబు శుక్రవారం జరిపిన ఉన్నతస్థాయి సమీక్షలో ఈ అంశంపై ప్రధానంగా చర్చించారు. ఈ ఏడాది నైరుతి రుతుపవనాల వల్ల సగటు వర్షపాతం 92 శాతానికే పరిమితం కావచ్చని అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా రాయలసీమలోని అనంతపురం, సత్యసాయి, కడప, కర్నూలుతో పాటు ప్రకాశం జిల్లాల్లో వర్షాభావ పరిస్థితులు తలెత్తవచ్చని, ఇది పప్పుధాన్యాలు, నూనెగింజలు,

- మిగతా 2లో..



## కార్మికులను, నేతలను తక్షణమే విడుదల చేయండి

### - వామపక్షాల డిమాండ్
### - నోయిడా సమ్మెకు మద్దతుగా జంతర్ మంతర్ వద్ద ఆందోళన

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం

నోయిడాతో సహా దేశ రాజధాని ప్రాంతంలో కార్మికులు, కార్మిక సంఘాల నాయకులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేసి, వారిని తక్షణమే విడుదల చేయకపోతే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని సిపిఎం సీనియర్ నాయకులు సుభాషిణీ అలీ హెచ్చరించారు. కార్మికుల సమ్మెకు సంఘీభావం తెలుపుతూ శుక్రవారం నాడిక్కడ జంతర్ మంతర్‌లో సిపిఎం, సిపిఐ, సిపిఐ (ఎంఎల్), ఆర్ఎస్‌పి, ఫార్వర్డ్ బ్లాక్, సిజిపిఐ పార్టీలు ఆందోళన చేపట్టాయి. సమ్మె జరిగిన నోయిడా, ఘజియాబాద్

- మిగతా 2లో..

## గ్రామ స్వరాజ్యం దిశగా ముందడుగు

### - ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్

అమరావతి - సూర్య వాస్తవం



రాష్ట్రంలో గ్రామ స్వరాజ్యం దిశగా పంచాయతీరాజ్ వ్యవస్థ కీలక ముందడుగులు వేస్తుందని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ తెలిపారు. పంచాయతీరాజ్

- మిగతా 2లో..


సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి


### ప్రభుత్వంతో ఆర్టీసీ జేఏసీ

# చర్చలు ఫలప్రదం..

- తెలంగాణలో రేపటి నుంచి రోడ్డెక్కనున్న బస్సులు!
- సమ్మె విరమించేందుకు కార్మిక సంఘాల అంగీకారం
- బత నుంచి యథావిధిగా బస్సు సర్వీసులు
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన జరిగిన భేటీ
- అధికారికంగా వెలువడనున్న ప్రకటన



హైదరాబాద్ - సూర్య వాస్తవం

తెలంగాణలో కొనసాగుతున్న ఆర్టీసీ సమ్మెకు తెరపడనుంది. ప్రభుత్వంతో ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) నేతలు జరిపిన చర్చలు ఫలప్రదంగా ముగిశాయి. దీంతో సమ్మెను

- మిగతా 2లో..




## ఏపీ లిక్కర్ స్కామ్‌లో ఈడీ మెరుపు దాడులు..

- కీలక నిందితుల ఇళ్లు, కార్యాలయాల్లో సోదాలు
- మద్యం కుంభకోణంలో మనీ లాండరింగ్ కోణాన్ని విచారిస్తున్న ఈడీ
- చెవిరెడ్డి, ధనుంజయరెడ్డి, రాజ్ కెసిరెడ్డి తదితరుల నివాసాల్లో సోదాలు
- లిక్కర్ స్కామ్‌లో వీరంతా కీలక పాత్ర పోషించినట్టు ఇప్పటికే గుర్తించిన సిట్

అమరావతి - సూర్య వాస్తవం

ఆంధ్రప్రదేశ్ రాజకీయాలను కుదిపేస్తున్న లిక్కర్ స్కామ్ కేసులో నేడు మరో కీలక సన్నివేశం చోటు చేసుకుంది. వేల కోట రూపాయల మద్యం

- మిగతా 2లో..



## సీఎం చంద్రబాబుకు ప్రతిష్ఠాత్మక అవార్డు...

- ఎకనమిక్ టైమ్స్ 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ 2025' అవార్డుకు చంద్రబాబు ఎంపిక
- పాలనలో సంస్కరణలు, పెట్టుబడుల ఆకర్షణకు గాను ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారం
- రేపు ముంబైలో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ చేతుల మీదుగా అవార్డు స్వీకరణ
- కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించడంపై జ్యూరీ ప్రశంస
- ముఖ్యమంత్రి ముంబై పర్యటన షెడ్యూల్ ఖరారు

2లో

## హవానాలో కమ్యూనిస్ట్, వర్కర్స్ పార్టీల
# అంతర్జాతీయ సమావేశం

(మొదటిపేజీ తరువాయి)

జరగనున్న క్యూబా నేత ఫైడెల్ కాస్ట్రో శత జయంతి ఉత్సవాల సందర్భంగా అంతర్జాతీయ సమావేశాన్ని నిర్వహించాలని నిర్ణయించినట్లు వర్కింగ్ గ్రూపు భేటీ ముగిసిన అనంతరం శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. టర్కీ కమ్యూనిస్టు పార్టీ ఆతిధ్యమిచ్చిన ఈ సమావేశంలో 23 కమ్యూనిస్టు, వర్కర్స్ పార్టీలకు చెందిన ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితులు, సమన్వయ భవిష్యత్ కార్యాచరణలపై వీరు చర్చించారు. ఈ సందర్భంగా అమెరికా ఆంక్షలను ఎదుర్కుంటున్న క్యూబాకు మద్దతుగా సంపూర్ణ సంపూర్ణ సంఘీభావాన్ని ప్రకటించాలని, సంయుక్త కార్యాచరణను చేపట్టాలని వీరు పిలుపునిచ్చారు. ఈ మేరకు చేసిన తీర్మానంలో క్యూబాపై దీర్ఘకాలంగా అమలవుతున్న ఆంక్షలను, ఇటీవల పెచ్చరిల్లిన వైఖరిని సమావేశం తీవ్రంగా ఖండించింది. క్యూబన్ల ప్రతిఘటనను వర్కింగ్ గ్రూపు ప్రశంసించింది. క్యూబాపై జరిగే ఏ దాడైనా అది యావత్ ప్రపంచ ప్రజలపై జరిగే దాడిగా పరిగణించాలని ఆ తీర్మానం పేర్కొంది.

**యుఎస్, ఇజ్రాయిల్ సైనిక దురాక్రమణపై ఆగ్రహం**

ఇరాన్, లెబనాన్‌లపై అమెరికా సామ్రాజ్యవాదం, ఇజ్రాయిల్ సాగించిన క్రూరమైన సైనిక దురాక్రమణ వర్కింగ్ గ్రూపు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ మేరకు చేసిన తీర్మానంలో ఈ దాడి పశ్చిమాసియాను మొత్తంగా ప్రమాదకరమైన చట్రంలోకి నెట్టివేసిందని పేర్కొన్నారు.
సామ్రాజ్యవాద దాడికి గురవుతున్న ఇరాన్, లెబనాన్, పాలస్తీనా ప్రజలకు సంఘీభావాన్ని వర్కింగ్ గ్రూపు ప్రకటించింది. విదేశీ జోక్యం లేకుండా తమ స్వంత భవిష్యత్‌ను నిర్ణయించుకునే హక్కు వారికుందని పేర్కొంది.

## ప్రభుత్వంతో ఆర్టీసీ జేఏసీ
# చర్చలు ఫలప్రదం..

(మొదటిపేజీ తరువాయి)

విరమిస్తున్నట్లు జేఏసీ నేతలు అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. అన్నీ అనుకున్నట్లు జరిగితే, శనివారం ఉదయం మొదటి షిఫ్ట్ నుంచే ఆర్టీసీ బస్సులు రోడ్డెక్కనున్నాయి. శుక్రవారం సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన మంత్రుల బృందం ఆర్టీసీ జేఏసీ నేతలతో సమావేశమైంది. ఈ భేటీలో మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, వివేక్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఆర్టీసీ ఉద్యోగులు, ఉపాధ్యాయుల వేతనాలు, పెన్షన్లు, ఇతర ప్రధాన డిమాండ్లపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. జేఏసీ నేతలు ప్రస్తావించిన అంశాలపై మంత్రుల బృందం సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ హామీతో జేఏసీ నేతలు సంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ సానుకూల పరిణామంతో ఆర్టీసీ సేవలు తిరిగి సాధారణ స్థితికి రావడానికి మార్గం సుగమమైంది. సమ్మె విరమణ వార్తతో ప్రయాణికులు, ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

## కార్మికులను, నేతలను తక్షణమే
# విడుదల చేయండి

(మొదటిపేజీ తరువాయి)

నుంచి కార్మిక నాయకులు ఈ ఆందోళనలో పాల్గొన్నారు. శాంతి యుతంగా ఆందోళన చేస్తున్న కార్మికులపై పోలీసులు దాడులు చేస్తుండటాన్ని నిరసిస్తూ ప్రధాన మంత్రి, కేంద్ర హోంమంత్రి, కేంద్ర కార్మికశాఖ మంత్రికి వామపక్షాలు లేఖలు పంపాయి. ఆందోళననుద్ధేశించి సుభాషిణి అలీ మాట్లాడుతూ ఢిల్లీ -- ఎన్‌సిఆర్ ప్రాంతాల కార్మికుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై తీవ్ర అసంతృప్తి నెలకొందని చెప్పారు. కనీస వేతనాలలివ్వ డం లేదని, ఎటువంటి భద్రత లేని పరిస్థితుల్లో కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారని, కార్మిక చట్టాలను అమలు చేయడం లేదని విమర్శించారు. కార్మికులు న్యాయబద్ధమైన డిమాండ్లతో ఆందోళన చేస్తున్నప్పుడల్లా... కఠినమైన ఆంక్షలు విధిస్తూ బిజెపి నేతృత్వంలోని ఢిల్లీ, యుపి రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రం అణచివేస్తున్నాయని పేర్కొన్నారు. యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం.. కార్మికులు పాకిస్తాన్ నుంచి వచ్చారని ఆరోపణలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులను తమ ప్రయోజనాలకు వాడుకుని, ఆ తరువాత వారిని దేశద్రోహులుగా చిత్రీకరించే బిజెపి రాజకీయాలను తిప్పికొట్టాలని సుభాషిణి అలీ పిలుపునిచ్చారు. సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు అమర్‌జిత్ కౌర్ మాట్లాడుతూ.. కార్మిక వ్యతిరేక ప్రభుత్వం దేశంలో ఉందని విమర్శించారు. లేబర్ కోడ్లు తెచ్చి కార్మిక హక్కులను హరిస్తోందని, ఇప్పుడు దానికి కొనసాగింపుగా నోయిడాతోపాటు దేశంలో కార్మికుల ఆందోళనలను అణచివేస్తోందని అన్నారు. సిపిఎం ఢిల్లీ రాష్ట్ర కార్యదర్శి అనురాగ్ సక్సేనా, సిపిఐ (ఎంఎల్) కేంద్ర కమిటీ సభ్యులు శ్వేతరాజ్, ఆర్‌ఎస్ దాగర్ (ఆర్‌ఎస్‌పి), చౌహాన్ (ఫార్వార్డ్ బ్లాక్), బిర్జునాయక్ (సిజెపిఐ) తదితరులు ప్రసంగించారు.

## ఏపీ లిక్కర్ స్కామ్‌లో
# ఈడీ మెరుపు దాడులు..

(మొదటిపేజీ తరువాయి)

కుంభకోణంలో మనీ లాండరింగ్ కోణాన్ని విచారిస్తున్న ఈడీ అధికారులు... కేసులోని ఐదుగురు కీలక వ్యక్తుల నివాసాలు, కార్యాలయాల్లో ఏకకాలంలో సోదాలు చేపట్టారు.

**సోదాలు ఎవరి నివాసాల పైన?**

చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి: వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే, కృష్ణమోహన్ రెడ్డి: మాజీ సీఎం జగన్ ఓఎస్డీ, ధనుంజయరెడ్డి: విశ్రాంత ఐఏఎస్ అధికారి, బాలాజీ గోవిందప్ప: భారతీ సిమెంట్స్ డైరెక్టర్, రాజ్ కెసిరెడ్డి: లిక్కర్ స్కామ్‌లో ప్రధాన నిందితుడు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం కుంభకోణంలో వీరంతా కీలక పాత్ర పోషించారని సిట్ ఇప్పటికే నిర్ధారించింది. అక్రమంగా సంపాదించిన ఆస్తులు, నగదు మళ్లింపునకు సంబంధించిన పక్కా ఆధారాల కోసమే ఈడీ ఈ ఆకస్మిక తనిఖీలు చేపట్టింది.

# గ్రామ స్వరాజ్యం దిశగా ముందడుగు

(మొదటిపేజీ తరువాయి)

వ్యవస్థలో క్షేత్రస్థాయి నుంచి విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నట్లు జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా సామాజిక మాధ్యమం ఎక్స్ ద్వారా శుక్రవారం వెల్లడించారు. ప్రతి గ్రామ పంచాయతీకి స్వతంత్ర ప్రతిపత్తి కల్పిస్తూ, గ్రామ సభలకు పూర్వ వైభవం తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గత రెండేళ్లలో గ్రామ స్వరాజ్యం సాధనకు పలు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంపూర్ణ సహకారం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో, ఉపాధి హామీ పథకం సమన్వయంతో గ్రామ స్థాయిలో పలు వినూత్న కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. గ్రామ సభలు, పల్లె పండగ, స్వచ్ఛ రథాలు, రాష్ట్ర గ్రామీణ జీవనోపాధుల మిషన్ కార్యక్రమాలు, మ్యాజిక్ డ్రైన్స్ వంటి ప్రాజెక్టులు గ్రామాల అభివృద్ధికి దోహదపడుతున్నాయని తెలిపారు.

# ప్రజాస్వామ్యం ఖూనీ

**న్యూఢిల్లీ - సూర్య వాస్తవం**

దేశ రాజకీయాల్లో ప్రజాస్వామ్యం పరిహాసానికి గురవుతోంది. కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలు దాడులు చేయడం... నిందితులుగా చెప్పబడ్డవారు ఆ తరువాత బిజెపిలో చేరి తమ మరకల్ని కడిగేసు కోవడం అనే కళంకిత రాజకీయాలు ఆప్ రాజ్యసభా పక్షం విలీనం కావడంతో మరోసారి చర్చనీయాంశ మయ్యాయి. పది రోజుల క్రితం ఇడి దాడులకు గురైన ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభా పక్ష నేత అశోక్ కుమార్ మిట్టల్, ఇటీవల కాలంలో బిజెపితో అనుబంధం పెంచుకున్న రాఘవ్‌చద్దా సహా ఏడుగురు ఎంపిలు కమలం పార్టీలో శుక్రవారం చేరిపోయారు.

ఆప్ ఎంపిలు రాఘవ్ చద్దా, సందీప్ పాఠక్, అశోక్‌కుమార్ మిట్టల్ శుక్రవారం సాయంత్రం బిజెపి ప్రధాన కార్యాలయంలో ఆ పార్టీ అధ్యక్షుడు నితిన్ నబిన్‌ను కలిశారు. ఈ సందర్భంగా రాఘవ్ చద్దా మీడియాతో మాట్లాడుతూ ఆప్ రాజ్యసభ సభ్యుల్లో మూడింట రెండొంతుల మంది రాజ్యాంగ నిబంధనల ప్రకారం బిజెపిలో విలీనం అవుతున్నామని చెప్పారు. ఏడుగురు ఎంపిలు విలీనపత్రంపై సంతకాలు చేశారని చెప్పారు. తమ ముగ్గురితోపాటు హర్భజన్‌సింగ్, రాజేంద్రగుప్తా, విక్రమ్‌జిత్ సింగ్ సాహ్నీ, స్వాతి మాలివాల్ విలీన పత్రంపై సంతకాలు చేసినట్లు చెప్పారు. ప్రధాని నరేంద్రమోడీపై ప్రశంసలు కురిపించారు.
రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ (ఫిరాయింపుల నిరోధక చట్టం) ప్రకారం ఏ పార్టీకి చెందిన సభ్యులైనా వ్యక్తిగతంగా రాజీనామా చేసి వేరే పార్టీలో చేరితే వారి పదవి పోతుంది. పార్టీలోని మొత్తం సభ్యుల్లో మూడింట రెండొం తుల (2/3) మంది ఏకమై మరో పార్టీలో విలీనమైతే వారిపై అనర్హత వేటు పడదు. రాజ్యసభలో ఆప్‌కు మొత్తం 10 మంది సభ్యులు ఉండగా, అందులో ఏడుగురు (70 శాతం) ఇప్పుడు బిజెపిలో విలీనం అయ్యారు. దీంతో వీరంతా తమ ఎంపి పదవులను కాపాడుకుంటూనే బిజెపిలో కొనసాగే అవకాశం లభించింది.

**ఆపరేషన్ లోటస్ ఇలా...**

ఆప్ ఎంపి రాఘవ్ చద్దాను రాజ్యసభలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పదవి నుంచి తప్పించి ఆప్, ఆ పదవిని అశోక్ కుమార్ మిట్టల్‌కు ఇటీవల కట్టబెట్టింది. అప్పట్లో అశోక్ మిట్టల్ మీడియాతో మాట్లాడుతూ పార్టీ ప్రక్రియలో భాగంగా తనకు ఈ పదవి కట్టబెట్టిందని, పార్టీకి అందరూ సమానమేనని పేర్కొన్నారు. ఆ సమయంలో రాఘవ్ చద్దా ఆగ్రహం వ్యక్తం చేయడంతోపాటు ఆప్‌లో చాలా కీలక పరిణామాలు చోటు చేసుకుంటాయని హెచ్చరించారు. ఈ నెల 15న ఇడి అశోక్ మిట్టల్ జలంధర్ నివాసంతో పాటు ఆయన సంస్థ (లవ్లీ యూనివర్శిటీ)కి సంబంధించిన పలు ప్రదేశాలలో సోదాలు నిర్వహించింది. ఫారిన్ ఎక్స్ఛేంజ్ మేనేజ్‌మెంట్ యాక్ట్ (ఎఫ్ఇఎంఎ) కింద మిట్టల్, ఆయన కుమారుడిపై మనీలాండరింగ్ దర్యాప్తునకు సంబంధించి తొమ్మిది ప్రదేశాలలో దాడులు చేపట్టారు. సరిగ్గా పది రోజులు తరువాత ఆయనసహా ఏడుగురు ఎంపిలు ఆప్‌కు రాజీనామా చేసి బిజెపిలో చేరారు.

**పంజాబ్‌లో పాగా వేసేందుకే...**

ఈ ప్రభావం పంజాబ్‌లోని అధికార ఆప్ పై తీవ్రంగా పడనుంది. ఈ ఏడుగురిలో ఆరుగురు పంజాబ్ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్నవారే. 2022లో పంజాబ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ భారీ మెజార్టీ సాధించిన తరువాత వీరంతా రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఇప్పుడు ఆప్ వద్ద పంజాబ్ నుండి కేవలం ఒకే ఒక్క రాజ్యసభ ఎంపి బల్బీర్ సింగ్ సీచేవాల్ మిగిలారు. మరో పది నెలల్లో పంజాబ్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తరుణంలో అక్కడి ఆప్ ప్రభుత్వానికి పెద్ద రాజకీయ సవాలుగా మారింది. గత కొంత కాలంగా ఆప్ నాయకత్వంతో విభేదిస్తున్న ఆ పార్టీ ఎంపి స్వాతి మాలివాల్ ఒంటరిగా బయటకు వస్తే పదవి పోతుందని భావించి వేచి చూశారు. ఇప్పుడు రాఘవ్ చద్దాతో చేతులు కలిపారు. ఆమె రాజ్యసభ పదవీకాలం 2030 వరకు ఉంది. ఫిరాయింపుల అనంతరం ప్రస్తుతం రాజ్యసభలో ఆప్‌కి ముగ్గురు (సంజరు సింగ్, బల్బీర్ సింగ్, నారాయణ్ దాసు గుప్తా) ఉన్నారు.

**పంజాబ్ ప్రజలకు బిజెపి**
**మరోసారి వెన్నుపోటు: కేజ్రీవాల్**

పంజాబ్ ప్రజలకు బిజెపి మరోసారి వెన్నుపోటు పొడిచిందని ఆప్ జాతీయ కన్వీనర్, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ విమర్శించారు. నేతలు వెళ్లిపోయినప్పటికీ.. ఆప్ ఎప్పుడూ ఐక్యంగానే ఉంటుందని పంజాబ్ సిఎం భగవంత్‌మాన్ అన్నారు. ఆప్ మరో ఎంపి సంజరు సింగ్ మాట్లాడుతూ తమ పార్టీకి చెందిన ఏడుగురు ఎంపిలను ప్రలోభపెట్టడానికి ఇడి, సిబిఐలను బిజెపి వాడుకుందని అన్నారు. వారు ఏడుగురూ పార్టీకి, రాష్ట్ర ప్రజలకు వెన్నుపోటు పొడిచారని చెప్పారు.

**గతంలోనూ ఇదే తీరు...**

బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రతిపక్ష పార్టీల నేతలపై ఇడి, సిబిఐ, ఐటి, ఎన్ఐఎ వంటి కేంద్ర ప్రభుత్వ సంస్థలను ఉపయోగించి, తద్వారా ఆయా నేతలను తమ పార్టీలో చేర్చుకోవడం బిజెపికి అలవాటుగా మారింది. 2014 నుంచి అనేక మంది ఇతర పార్టీల నేతలను బ్లాక్ మెయిల్ చేసి తన పార్టీలో చేర్చుకుంది.

కేంద్ర ప్రభుత్వ సంస్థల దాడుల జరిగిన తరువాత, ఆయా నేతలు బిజెపిలో చేరితే ఇక దాడులు ఉండవు, విచారణలుండవు అన్న రీతిగా వ్యవస్థ తయారైంది.

## ఈ ఏడాది
# ఎల్‌నినో ముప్పు...

(మొదటిపేజీ తరువాయి)

ఉద్యాన పంటలపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సవాలును అధిగమించేందుకు 'ప్రీ-మాన్‌సూన్ డ్రై సోయింగ్' (పీఎండీఎస్) విధానాన్ని ఒక అస్త్రంగా ప్రయోగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. వర్షాలు కురవకముందే విత్తనాలు నాటే ఈ పద్ధతి ద్వారా రైతులకు పెట్టుబడి ఖర్చు, ఎరువులు, నీటి వినియోగం తగ్గుతుందని అధికారులు వివరించారు. తద్వారా ఎకరాకు రూ.5,000 నుంచి రూ.7,000 వరకు అదనపు ఆదాయం వస్తుందని తెలిపారు. ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా 20 లక్షల ఎకరాల్లో పీఎండీఎస్ విధానాన్ని అమలు చేయాలని ముఖ్యమంత్రి లక్ష్యంగా నిర్దేశించారు.

**వ్యవసాయంలో సమూల మార్పులే లక్ష్యం**

రైతుకు సాగు భద్రత కల్పించి, అధిక ఆదాయం సాధించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఏడాదంతా పొలం పచ్చగా ఉండేలా, భూమిని భాగాలుగా విభజించి ఒకే రైతు బహుళ పంటలు సాగు చేసేలా ప్రోత్సహించాలని సూచించారు. మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటల వైపు రైతులను మళ్లించాలని, వాటి వల్ల కలిగే లాభాలను వివరించి చెప్పాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. రైతు బజార్ల నుంచి నేరుగా ఇంటికే సరుకులు డెలివరీ చేసే వ్యవస్థను ఏర్పాటు చేయాలని, అవసరమైతే ఏజెన్సీల సేవలు వినియోగించుకోవాలని ఆదేశించారు.

**హార్టికల్చర్ హబ్.. ప్రత్యేక పంటలపై దృష్టి**

రాష్ట్రంలో ఉద్యానవన రంగానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. మొత్తం 50 లక్షల ఎకరాల్లో హార్టికల్చర్ సాగు చేపట్టేలా కార్యాచరణ సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. ముఖ్యంగా రాయలసీమను 'గ్లోబల్ హార్టికల్చర్ హబ్'గా తీర్చిదిద్దేందుకు క్లస్టర్ల వారీగా అభివృద్ధి ప్రణాళికలు చేపట్టాలన్నారు. ఇందులో భాగంగా ప్రపంచంలోనే తొలిసారిగా 250 ఎకరాల్లో 'కోకో సిటీ' ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఇది ఔత్సాహిక రైతులకు ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌గా ఉపయోగపడాలని సూచించారు. అరకులో కుంకుమ పువ్వు, అనంతపురంలో యాపిల్ సాగును ప్రోత్సహించడంతో పాటు అవకాడో, అంజీర్, పనస, మిరియాల సాగును విస్తరించాలని నిర్దేశించారు. అంజీర్ వంటి పండ్లను డ్రైఫ్రూట్స్‌గా మార్చి విలువ పెంచేలా చూడాలన్నారు. 'ఏపీ మష్రూమ్ మిషన్ 2026-31' కింద ఏటా లక్ష మెట్రిక్ టన్నుల దిగుబడి సాధించాలని లక్ష్యం నిర్దేశించారు.

**ప్రకృతి సాగుకు పెద్దపీట**

రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయాన్ని అన్ని గ్రామాలకు విస్తరించాలని ముఖ్యమంత్రి భారీ లక్ష్యాన్ని నిర్దేశించారు. 2025-26లో 9.26 లక్షల హెక్టార్లలో ప్రకృతి సేద్యం జరగగా, ఈ ఏడాది (2026-27) ఏకంగా 11 లక్షల హెక్టార్లకు పెంచాలని ఆదేశించారు. రాష్ట్రంలోని 13,300 గ్రామ పంచాయతీల్లో 25 లక్షల మంది రైతులను ఇందులో భాగస్వాములను చేయాలన్నారు. ప్రకృతి సాగు ఉత్పత్తులకు సరైన సర్టిఫికేషన్ అందించి, అధిక ధరకు అమ్ముకునేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

**సాంకేతికతతో రైతుకు భరోసా**

వ్యవసాయంలో ఆధునిక సాంకేతికత వినియోగంపై సీఎం దృష్టి సారించారు. 'ఫార్మర్ యాప్'లో ఇప్పటివరకు 8 లక్షల మంది రైతులు నమోదు చేసుకున్నారని అధికారులు తెలుపగా, రిజిస్ట్రేషన్‌తో పాటు ఎంతమంది రైతులు దానిని వినియోగించి లబ్ధి పొందుతున్నారనేదే ముఖ్యమని సీఎం అన్నారు. ఈ యాప్ ద్వారా పంటల వివరాలు, భూసార పరీక్షలు, వాతావరణ సమాచారం, ప్రభుత్వ పథకాలు వంటివి రైతులకు అందుబాటులో ఉంటాయి. అదేవిధంగా, రైతు భరోసా కేంద్రాల పనితీరును పర్యవేక్షించేందుకు రూపొందించిన 'ఆర్ఎస్కే ఇంటిలిజెన్స్ హబ్ డ్యాష్‌బోర్డ్'లో సమాచారం ఎప్పటికప్పుడు కచ్చితంగా ఉండేలా చూడాలని స్పష్టం చేశారు.

## సీఎం చంద్రబాబుకు
# ప్రతిష్ఠాత్మక అవార్డు...

**అమరావతి - సూర్య వాస్తవం**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు మరో అరుదైన జాతీయ స్థాయి గౌరవాన్ని అందుకోబోతున్నారు. దేశంలోని ప్రతిష్ఠాత్మక మీడియా సంస్థ ఎకనమిక్ టైమ్స్ ప్రకటించిన 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ 2025' అవార్డుకు ఆయన ఎంపికయ్యారు. రాష్ట్రంలో పాలనను పరుగులు పెట్టిస్తూ, వ్యాపార నిర్వహణను సులభతరం చేస్తూ ఆయన అమలు చేస్తున్న విప్లవాత్మక విధానాలకు గుర్తింపుగా ఈ పురస్కారం వరించింది. ఈ అవార్డును అందుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం ముంబైలో పర్యటించనున్నారు.

**పాలనా సంస్కరణలకు పట్టం**

'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'తో పాటు 'స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్' వంటి విధానాలను పక్కాగా అమలు చేస్తూ, రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడంలో చంద్రబాబు చూపుతున్న చొరవను ఎకనమిక్ టైమ్స్ జ్యూరీ ప్రత్యేకంగా ప్రశంసించింది. ముఖ్యంగా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అతి తక్కువ కాలంలోనే రాష్ట్రానికి సుమారు రూ.20 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను తీసుకురావడంలో ఆయన సఫలీకృతం కావడం ఈ అవార్డు ఎంపికలో కీలక పాత్ర పోషించింది. పారిశ్రామిక అనుమతుల ప్రక్రియను సరళతరం చేయడం, టెక్నాలజీ, ఐటీ, ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఎనర్జీ వంటి భవిష్యత్ రంగాల్లో ఏపీని దేశంలోనే అగ్రగామిగా నిలపాలనే ఆయన లక్ష్యాన్ని జ్యూరీ కొనియాడింది. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా హైదరాబాద్‌ను ప్రపంచ ఐటీ పటంలో నిలబెట్టిన అనుభవాన్ని ప్రస్తుత నవ్యాంధ్ర నిర్మాణంలోనూ చంద్రబాబు ప్రదర్శిస్తున్నారని పేర్కొంది.

**ముంబైలో ఘనంగా కార్యక్రమం**

ముంబైలోని జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో శనివారం సాయంత్రం 5:30 నుంచి 7:30 గంటల మధ్య ఈ అవార్డుల ప్రదానోత్సవం జరగనుంది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, దేశంలోని ప్రముఖ పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్ దిగ్గజాల సమక్షంలో చంద్రబాబు ఈ పురస్కారాన్ని స్వీకరిస్తారు. గతంలో ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును అరుణ్ జైట్లీ, పీయూష్ గోయల్, నితీష్ కుమార్, అశ్వినీ వైష్ణవ్, ఎస్. జై శంకర్ వంటి ప్రముఖులు అందుకున్నారు. వారి సరసన ఇప్పుడు చంద్రబాబు చేరనున్నారు.

**సీఎం పర్యటన షెడ్యూల్ ఇలా..**

ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం అమరావతి నుంచి ముంబైకి వెళ్లనున్నారు. ఆయన పర్యటన షెడ్యూల్ ఈ విధంగా ఉంది...శనివారం మధ్యాహ్నం 12:50 గంటలకు: ముఖ్యమంత్రి తన క్యాంపు కార్యాలయం నుంచి గన్నవరం విమానాశ్రయానికి బయలుదేరుతారు.
మధ్యాహ్నం 2:40 గంటలకు: ముంబై విమానాశ్రయానికి చేరుకుంటారు.
సాయంత్రం 5:25 గంటలకు: అవార్డుల కార్యక్రమం జరిగే జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌కు వెళ్తారు.
రాత్రి 9:30 గంటల వరకు: ఎకనమిక్ టైమ్స్ అవార్డుల ప్రదానోత్సవంలో పాల్గొంటారు.
రాత్రి 9:50 గంటలకు: ముంబై నుంచి విమానంలో తిరిగి అమరావతికి పయనమవుతారు.

# సంపాదకీయం



## రైతు సమాచారంలో ఆశించిన స్థాయికి చేరని డిజిటల్ సేవలు..!

### - సన్నిహిత సమాచారం పైనే అన్నదాత విశ్వాసం..!

పంట ఉత్పాదకత పెరగడంలో, సాగు నిర్ణయాల్లో, స్థిరమైన వ్యవసాయ విధానాల అమలులో వ్యవసాయ సమాచారం కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, పాడి రైతులు ఇప్పటికీ ఎక్కువగా సాంప్రదాయ సమాచార వనరులపై ఆధారపడుతున్నారు. ఇటీవల తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జరిగిన ఒక అధ్యయనంలో పలు ఆసక్తికర అంశాలు వెల్లడయ్యాయి. వరి ఎగుమతి ప్రాంతాల్లో నిర్వహించిన పరిశోధనలో ఈ అంశాలు వెలుగులోకి వచ్చాయి.వాతావరణ మార్పులు, పురుగు నియంత్రణ, ఎరువుల వినియోగం, నీటి నిర్వహణ, మార్కెట్ ధరల వంటి కీలక విషయాల్లో రైతులు కుటుంబ సభ్యులు, స్నేహితులు, ఇరుగు పొరుగువారు వంటి వ్యక్తిగత వనరులపై ఎక్కువగా ఆధారపడుతున్నట్లు తేలింది. శాస్త్రీయ వ్యవసాయ సమాచార వనరులు, డిజిటల్ ప్లాట్‌ఫార్మ్‌ల వినియోగం ఇంకా ఆశించిన స్థాయికి చేరలేదని అధ్యయనం స్పష్టం చేసింది.

**కుటుంబమే ప్రధాన సమాచారం వనరు..**

తెలంగాణలో 65 శాతం, ఆంధ్రప్రదేశ్‌లో 68.75 శాతం రైతులు కుటుంబ సభ్యులు, స్నేహితుల నుంచే వ్యవసాయ సమాచారాన్ని ఎక్కువగా పొందుతున్నట్లు తేలింది. పొరుగువారి నుంచి సమాచారం పొందే శాతం కూడా గణనీయంగా ఉంది. అయితే ఈ విధానం వల్ల ఆధునిక "గుడ్ అగ్రికల్చరల్ ప్రాక్టీసెస్ (ఉంఖ)" గురించి అవగాహన తగ్గే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. గ్రామీణ సహకార వ్యవస్థ బలంగా ఉన్నప్పటికీ, సమాచారం తరతరాలుగా పరిమిత వర్గాల్లోనే కొనసాగుతుందని అధ్యయనం పేర్కొంది.ప్రభుత్వ వ్యవసాయ అధికారులపై అధిక విశ్వాసం..సాంప్రదాయేతర వర్గాల్లో రాష్ట్ర వ్యవసాయ శాఖ అధికారులపై రైతుల విశ్వాసం అత్యధికంగా ఉన్నట్లు తేలింది. తెలంగాణలో 71.25 శాతం, ఆంధ్రప్రదేశ్‌లో 73.75 శాతం రైతులు వీరి ద్వారా సమాచారం పొందుతున్నారు.తెలంగాణలో రైతు వేదికల ద్వారా, ఆంధ్రప్రదేశ్‌లో రైతు భరోసా కేంద్రాల (ఖీఃఐబ) ద్వారా వ్యవసాయ సలహాలు చేరుతున్నప్పటికీ, కొన్ని గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా పూర్తి స్థాయి చేరిక లేనట్లు గుర్తించారు. శాస్త్రవేత్తలు, ఎఅంఖీ సంస్థలతో రైతుల ప్రత్యక్ష సంబంధం తక్కువగా ఉండడం కూడా ఒక ప్రధాన లోటుగా పరిశోధన పేర్కొంది. ఎన్జీవోల పాత్ర కూడా పరిమితంగానే ఉంది.

**మీడియా వినియోగంలో మార్పులు.. మొబైల్ పై ఆసక్తి...**

మాస్ మీడియా వర్గంలో కిసాన్ మేళాలు, వ్యవసాయ ప్రదర్శనలు రైతులకు ప్రధాన సమాచార వేదికలుగా నిలుస్తున్నాయి. ప్రత్యక్షంగా నేర్చుకునే అవకాశం ఉండటంతో రైతులు వీటికి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు.న్యూస్‌పేపర్లు మోస్తరు స్థాయిలో వినియోగంలో ఉండగా, మొబైల్/ఇంటర్నెట్ ఆధారిత సేవలు పెరుగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఈ డిజిటల్ వినియోగం కొంత ఎక్కువగా కనిపిస్తోంది.టీవీ వినియోగం పరిమితంగా ఉండగా, రేడియో పూర్తిగా దాదాపు వినియోగంలో లేకపోవడం గమనార్హం. ఇది సమాచార వినియోగంలో డిజిటల్ మరియు విజువల్ మీడియా వైపు రైతులు మళ్లుతున్న సంకేతంగా కనబడుతోంది.మొత్తం వినియోగ ధోరణి..అధ్యయనంలో పాల్గొన్న రైతుల్లో ఎక్కువ మంది (సుమారు 61.88 శాతం) మధ్యస్థ స్థాయి సమాచార వినియోగాన్ని చూపినట్లు తేలింది. తక్కువ స్థాయి వినియోగం 21.87 శాతం ఉండగా, అధిక స్థాయి వినియోగం 16.25 శాతంగా నమోదైంది.

**నిపుణుల అభిప్రాయం..**

వ్యవసాయ సమాచార వ్యవస్థలో ప్రభుత్వ విస్తరణ సేవలు కీలకంగా ఉన్నప్పటికీ, పరిశోధనా సంస్థలు?రైతుల మధ్య దూరం తగ్గించాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. డిజిటల్ సేవలు, మొబైల్ యాప్స్ మరింత విస్తృతంగా చేరితే మాత్రమే ఆధునిక వ్యవసాయ పద్ధతుల స్వీకరణ పెరుగుతుందని అభిప్రాయపడుతున్నారు. పరిశోధన ప్రకారం, రైతులు ఇప్పటికీ కుటుంబం, స్నేహితులు వంటి సాంప్రదాయ వనరులపైనే ఎక్కువగా ఆధారపడుతున్నప్పటికీ, ప్రభుత్వ వ్యవసాయ సేవలు మరియు డిజిటల్ ప్లాట్‌ఫార్మ్‌ల వైపు నెమ్మదిగా మార్పు కనిపిస్తోంది. అయితే ఈ మార్పు వేగం ఇంకా పెరగాల్సిన అవసరం ఉందని అధ్యయనం స్పష్టం చేసింది

## పెట్రోల్ ధరలు పెరుగుతాయా.. తగ్గుతాయా ?

**ముంబై-సూర్య వాస్తవం:** పశ్చిమాసియా యుద్ధం కారణంగా దేశంలో చమురు కొరత నెలకొంది. ఇప్పటికే ఎల్పీజీ ధరను కేంద్రం పెంచింది. యుద్ధం ముగిసే సూచనలు కనిపించడం లేదు. సీజ్‌ఫైర్ కుదిరినా శాశ్వత శాంతి ప్రయత్నాలు ఫలించడం లేదు. మరోవైపు హర్మూజ్‌లో ఇప్పుడు అమెరికా పట్టు సాధించింది. ఈ నేపథ్యలో చమురు ధరలు పెరుగుతాయని ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో కేంద్ర పెట్రోలియం శాఖ అధికారులు పెట్రోల్, డీజిల్ ధరల పెంపు గురించి వ్యాప్తమైన ఆందోళనలను తొలగించారు. ప్రభుత్వ స్థాయిలో అలాంటి ప్రతిపాదనలు లేవని ప్రకటించింది.సోషల్ మీడియాలో పెట్రోల ధరలు రూ.5 నుంచి 10 వరకు ధరలు పెరుగుతాయనే తప్పుడు సమాచారం వ్యాప్తి చెందింది. ఈ వార్తలు వాహనదారులు, వ్యాపారుల్లో టెన్షన్‌కు కారణమయ్యాయి. కేంద్రం ట్విట్టర్ ద్వారా తక్షణ స్పందించి, ఇలాంటి ప్రణాళికలు లేనటి వాస్తవాన్ని ప్రకటించింది.40 ఏళ్లుగా ఇంధన ధరల్లో మార్పు లేకుండా ఉన్న ఏకైక దేశం భారత్. అంతర్జాతీయ క్రూడ్ ఆయిల్ ధరలు 70?80 డాలర్ల మధ్య ఊపందుకున్నా, ప్రభుత్వం పోషక విధానాలతో పౌర భారాన్ని తగ్గించింది. ఈ స్థిరత్వం వాహన రవాణా, వ్యవసాయం, చిన్న వ్యాపారాలకు మేలు చేస్తోంది.ప్రపంచవ్యాప్తంగా ఇంధన ధరలు 20?30 శాతం పెరిగిన సమయంలో భారత్ ప్రభుత్వం పౌరాభివృద్ధి దృష్ట్యా చర్యలు తీసుకుంటోంది. డీజిల్‌పై వెయ్యి కోట్ల సబ్సిడీ, పెట్రోల్‌పై పన్ను తగ్గించి ధరలను అదుపులో ఉంచింది. దీంతో వీలయినంత తక్కువ ధరలతో పౌరులకు అందిస్తున్నారు.తప్పుడు ప్రచారంతో ప్రజల్లో గందరగోళం నెలకొంది. తాజాగా ప్రభుత్వం ముందస్తు సమాచారంతో అనవసర భయాలను నివారిస్తోంది. ఆర్థిక స్థిరత్వం కోసం ఇంధన విధానం మరింత బలపడుతుందని అంచనా.

# పెన్షన్లకు దరఖాస్తులు చేసుకోండి...

### - 28 కేటగిరిలలో ఫించన్లు

**విజయవాడ-సూర్య వాస్తవం:**

ఏపీ ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పింఛన్లకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. జూన్ నుంచి కొత్తవారికి పింఛన్లు ఇవ్వాలని కసరత్తు చేస్తున్నారు. ముందుగా వితంతువులకు కొత్తగా పింఛన్లు మంజూరు చేయనున్నారు. మొత్తం 1.53 లక్షల మంది అర్హులని అంచనా వేస్తున్నారు. జూన్ నెలలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్న సందర్భంగా కొత్త పింఛన్లు మంజూరు చేయనున్నారు. వితంతువుల తర్వాత దివ్యాంగులకు ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. ఆంధ్రప్రదేశ్‌లో కొత్త పింఛన్ల మంజూరుకు సంబంధించి ప్రభుత్వం త్వరలోనే తీపికబురు చెప్పనుంది. రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా పింఛన్ల కోసం ఎదురు చూస్తున్న వారికి ఊరట కల్పించేందుకు కసరత్తు చేస్తోంది. కొత్త పింఛన్ల మంజూరుకు సంబంధించి.. ముందుగా అర్హులైన వారికి వితంతు పింఛన్లు ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. ఈ ఏడాది జూన్ 12కు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతోంది. ఆ రోజు నుంచి వితంతు పింఛన్లు మంజూరు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో మొత్తం 1.53 లక్షలమంది వితంతు పింఛన్‌లకు అర్హులు ఉంటారని అంచనాలు ఉన్నాయి. వీరందరికి కొత్తగా పింఛన్లు నెలకు రూ.4 చొప్పున ఇవ్వాలని ప్లాన్ చేస్తున్నారు. ఈ 1.53 లక్షలమందికి పింఛన్ల కోసం నెలకు రూ.61 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేస్తున్నారు.

కూటమి ప్రభుత్వం ఇప్పటికే పింఛన్ తీసుకునే భర్త చనిపోతే.. వారి స్థానంలో భార్యకు స్పౌజ్ కేటగిరిలో పింఛన్ ఇస్తోంది. ఈ ప్రక్రియ ప్రతి నెలా కొన సాగుతోంది.. కొత్త పింఛన్లు మంజూరు చేస్తున్న సంగతి తెలిసిందే. వెంటనే భార్య పేరు మీద ఆ తదుపరి నెల నుంచి రూ.4వేలు చొప్పున రుణం మంజూరు చేస్తోంది. ఇలా మొత్తం 2.30 లక్షలమందికి కొత్త పింఛన్లు మంజూరు చేశారు. అయితే 60 ఏళ్లలోపు మగవారికి పింఛన్లు రావు.. ఒకవేళ భర్త చనిపోతే భార్య వితంతు కింద పింఛన్ మంజూరు చేస్తారు. అందుకే వీరందరికి ముందుగా వితంతు కేటగిరీలో కొత్త పింఛన్లు మంజూరు చేయాలని నిర్ణయించింది.వితంతు కేటగిరిలో పింఛన్లు




మంజూరు చేసిన తర్వాత అర్హులైన దివ్యాంగులకు కొత్త పింఛన్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. దివ్యాంగుల కేటగిరిలో ఏకంగా లక్షమంది వరకు దరఖాస్తు చేసుకున్నారు. అయితే దివ్యాంగుల కోటాలో ప్రస్తుతం 6.50 లక్షలమంది పించన్లు తీసుకుంటున్నారు. వీరిలో ఓ లక్షమంది వరకు అనర్హులు ఉన్నారు.. ఈ లక్షమంది అనర్హుల్ని ఎలా నిరోధించాలని కసరత్తు జరుగుతోంది. ఏపీ ప్రభుత్వం ప్రతి నెలా వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలతో పాటుగా ఆరోగ్య పింఛన్లతో కలిపి 28 కేటగిరీల్లో పంపిణీ చేస్తోంది. కొత్త పింఛన్ల కోసం దాదాపు 10 లక్షలమంది వరకు దరఖాస్తు చేసుకునే ఛాన్స్ ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. వీరికి పింఛన్లు ఇవ్వాలంటే నెలకు రూ.400 కోట్లు.. అదే ఏడాదికి అయితే రూ.4,800 కోట్లు ఖర్చవుతుందనే అంచనాలు ఉన్నాయి. మొత్తం మీద కూటమి ప్రభుత్వం కొత్త పింఛన్లకు సంబంధించి కసరత్తు మొదలుపెట్టింది. త్వరలోనే కొత్త పింఛన్ల అంశంపై పూర్తిస్థాయిలో క్లారిటీ వస్తుందని చెబు తున్నారు.. జూన్ నాటికి అర్హులకు అవకాశం దక్కుతుందని భావిస్తున్నారు.

**వితంతవులు, దివ్యాంగులకు..**



ఏపీలో పింఛన్ కోసం ఎదురుచూస్తున్న వారికి గుడ్ న్యూస్. జూన్ నుంచి కొత్త పింఛన్లు ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది.కూటమి వచ్చిన తర్వాత కేవలం స్పౌజ్ పింఛన్లు మాత్రమే అందించింది. కానీ కొత్తగా వితంతు పింఛన్లు ఇంతవరకు అందించలేదు. దీంతో ముందుగా వితంతువులకు కొత్త పింఛన్లు మంజూరు చేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1.53 లక్షల మంది వితంతు పింఛన్లకు అర్హులుగా తేలింది. కూటమి అధికారంలోకి వచ్చి జూన్ నాటికి రెండేళ్లు పూర్తవుతుంది.. ఆ సందర్భంగా వితంతు పింఛన్లు మంజూరుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. వితంతువులకు పూర్తయిన తర్వాత దివ్యాంగులకు సైతం కొత్త పింఛన్లు మంజూరు చేసే అవకాశం ఉంది. క్రమేపి పురుషుల్లో కూడా కొత్తవారికి, ఓల్డ్ ఏజ్ పెన్షన్లు అందించనుంది ప్రభుత్వం.ఈ ఏడాది జూన్ 12 నాటికి కూటమి అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతుంది. ఆ రోజు నుంచి వితంతు పింఛన్లు మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో మొత్తం 1.53 లక్షల మంది వితంతు పింఛన్లకు అర్హులు అని అంచనాలు ఉన్నాయి. వీరందరికీ పింఛన్లు మంజూరు చేయాలన్న ఆలోచనలో ఉంది ప్రభుత్వం. నాలుగు వేల రూపాయల చొప్పున వీరికి పింఛన్ మొత్తం అందనుంది. ఈ నిర్ణయంతో రాష్ట్ర ప్రభుత్వంపై ప్రతినెల రూ.61 కోట్లు అదనపు భారం పడనుంది.. అయితే కొత్త పింఛన్ల మంజూరుకు సంబంధించి చంద్రబాబు ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు. అందుకే ఇప్పుడు ముందుగా వితంతువులకు, తర్వాత దివ్యాంగులకు, చివరిగా ఓల్డ్ ఏజ్ వారికి పింఛన్లు ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ నిర్ణయం తీసుకుంది. భర్త చనిపోతే ఆ నెల నుంచి భార్యకు పింఛన్ వర్తింపజేశారు. ఇలా ఇప్పటివరకు 2.30 లక్షల మందికి కొత్త పింఛన్లు అందజేశారు. అయితే వితంతువులు లక్షలాదిమంది పింఛన్ల కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. అందుకే వారికి ముందుగా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. మరోవైపు దివ్యాంగులకు సైతం అందించేందుకు నిర్ణయించింది ప్రభుత్వం. దివ్యాంగుల కోటాలో ఏకంగా లక్ష మంది వరకు దరఖాస్తు చేసుకున్నారు. ప్రస్తుతం 6.50 లక్షల మంది దివ్యాంగులు పింఛన్లు తీసుకుంటున్నారు. మొత్తానికైతే ఏపీలో కొత్త పింఛన్ల ప్రక్రియ అప్పుడే ప్రారంభం అయ్యింది.

# నేరేడి ప్రాజెక్టు డీపీఆర్ రెడీ..

**శ్రీకాకుళం-సూర్య వాస్తవం:**

ఉత్తరాంధ్రవాసులు, ముఖ్యంగా శ్రీకాకుళ జిల్లావాసులు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న నేరడి బ్యారేజి నిర్మాణానికి ఇటీవల అడ్డంకులు తొలగి పోయాయి. ఏపీ ప్రభుత్వం నేరడి బ్యారేజీ నిర్మాణంపై ఫోకస్ పెట్టింది.. ఈ క్రమంలో తొలి అడుగు పడింది. తాజాగా నేరడి బ్యారేజీకి సంబంధించి రూ.70 కోట్లతో కొత్త డీపీఆర్ ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించారు. అలాగే ఒడిశా ప్రభుత్వానికి కూడా త్వరలో లేఖ రాయనున్నారు. శ్రీకాకుళంజిల్లా వాసుల ఎన్నో ఏళ్ల నిజం కాబోతోంది.. దాదాపు 65 ఏళ్ల తర్వాత కీలక ముందగుడు పడింది. ఎంతో కాలంగా ఎదరు చూస్తున్న నేరడి బ్యారేజీ నిర్మాణం కోసం కొత్త డీపీఆర్‌కు ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించారు. ఇటీవల వీడబ్ల్యూడీటీ (వంశధార నదీ జలాల వివాదాల ట్రైబ్యునల్) తీర్పుపై కేంద్రం గెజిట్ నోటిఫై చేసిన సంగతి తెలిసిందే.. దీంతో బ్యారేజీ నిర్మాణానికి లైన్ క్లియర్ అయ్యింది. దీంతో ఏపీ ప్రభుత్వం బ్యారేజ్ నిర్మాణంపై ఫోకస్ పెట్టింది. నేరడి బ్యారేజీ నిర్మాణానికి అడ్డంకులు తొలగిపోవడంతో కొత్త డీపీఆర్ తయారీ, సర్వే సహా ఇతర పనుల కోసం రూ.70 కోట్లు అవసరమని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు.శ్రీకాకుళం జిల్లాలో ఈ నేరడి బ్యారేజి ఆలస్యంకావడంతో నీళ్ల మళ్లింపు కోసం సైడ్ వియర్ నిర్మించారు.. కానీ ఆ ప్రయత్నం విజయవంతంకాలేదు. హిరమండలంలో ఎత్తిపోతలను ప్లాన్ చేసి.. మొత్తం 19.5 డీఎంసీల నీళ్లు మళ్లించాలని భావించారు.. కానీ ఆ నిర్మాణం కూడా పూర్తికాని పరిస్థితి ఉంది. ఇప్పుడు నేరడి బ్యారేజి పనులు చేపట్టి పూర్తిచేస్తే తొలిదశలో లక్షా 48వేల ఎకరాలకు నీళ్లు అందించొచ్చని చెబుతున్నారు. రెండో రెండో దశలో మరో లక్షా 7వేల 280 ఎకరాలకు నీళ్లు ఇవ్వొచ్చంటున్నారు. సాగునీరుతో పాటుగా తాగునీటి సమస్య కూడా తీరుతుందని.. వంశధార-నాగావళి అనుసంధానం పలితాలు దక్కుతాయంటున్నారు.శ్రీకాకుళం జిల్లా భామిని మండలం నేరడి దగ్గర బ్యారేజీ నిర్మాణానికి 1961లో



తొలి అడుగు పడింది.. అప్పటి నుంచి కోర్టు చిక్కులతో ఈ ప్రాజెక్టు పెండింగ్‌లోనే ఉంది. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నేరడి బ్యారేజీ అంశం గురించి కేంద్రంతో మాట్లాడారు. ఢిల్లీ వెళ్లిన సమయంలో కేంద్ర జలశక్తిమంత్రి, ఆ శాఖ అధికారులతో సంప్రదింపులు జరిపారు. ఇటీవల నేరడి బ్యారేజ్‌కు సంబంధించి.. వీడబ్ల్యూడీటీ (వంశధార నదీ జలాల వివాదాల ట్రైబ్యునల్) తుది తీర్పును అమలు చేస్తూ గెజిట్ నోటిఫికేషన్ వచ్చేసింది. మరోవైపు ఒడిశా ప్రభుత్వం సుప్రీంకోర్టులో వేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను కూడా ఉపసంహరించుకునేలా ఏపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. సుప్రీం కోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌లో కోరినవాటిని పరిష్కరించేందుక అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పింది. త్వరలోనే ఒడిశా ప్రభుత్వానికి లేఖ రాసే అవకాశం ఉందంటున్నారు.

# రూ. 403 కోట్ల పనులెప్పుడు

**తిరుపతి-సూర్య వాస్తవం:**

తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో రూ. 1,586 కోట్లతో చేపట్టిన స్మార్ట్ సిటీ పనులు అస్తవ్యస్తంగా మారాయి. 2019 ఇప్పటికే టెండర్ల ప్రక్రియ పూర్తయి పనులు ప్రారంభమైనప్పటికీ, ఆ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం కీలక ప్రాజెక్టులను పక్కన పెట్టేసింది. ఫలితంగా సుమారు రూ. 403 కోట్ల విలువైన పనులు అసంపూర్తిగా మిగిలిపోయాయి. తాజాగా అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఈ ప్రాజెక్టులను పూర్తి చేయడంపై దృష్టి సారించింది.ప్రస్తుతం ఆగిపోయిన పనులు పూర్తి కావడానికి మరో రూ. 246.90 కోట్లు అవసరమని అంచనా. ముఖ్యంగా సిటీ



ఆపరేషన్ సెంటర్ (కమాండ్ కంట్రోల్ సెంటర్) భవన నిర్మాణానికి రూ. 274.50 కోట్లు కేటాయించగా, ఇప్పటివరకు కేవలం రూ. 27.60 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. మిగిలిన రూ. 246.90 కోట్లు వస్తేనే ఈ ప్రాజెక్టు పట్టాలెక్కే అవకాశం ఉంది.తుకివాకంలో నిర్మిస్తున్న 24 ఎంఎల్‌డీ సామర్థ్యం గల ప్లాంట్ పనులు మధ్యలోనే ఆగిపోయాయి. దీనికోసం రూ. 45.75 కోట్లు కేటాయించగా, రూ. 21.17 కోట్లు ఖర్చయ్యాయి. మిగిలిన నిధులను 'అమృత్ 2.0' పథకం ద్వారా సేకరించాలని అధికారులు భావిస్తున్నారు. గొల్లవానిగుంట స్టేడియం, బాస్కెట్‌బాల్ ఇండోర్ స్టేడియం పనులు అసంపూర్తిగా ఉండటంతో వాటిని ఇతర ప్రభుత్వ సంస్థలకు అప్పగించే యోచనలో ఉన్నారువినాయక సాగర్ వద్ద దుకాణాలు, నెహ్రూ మున్సిపల్ పాఠశాల మైదానంలో పనుల కోసం రూ. 4.91 కోట్లు కేటాయించగా, రూ. 2.38 కోట్లు చెల్లించారు. మిగిలిన నిధులను నగరపాలక సంస్థ సమకూర్చుకోవాల్సి ఉంది.పిపిపి (ఖఖఖ) పద్ధతిలో తుకివాకంలో 6 మెగావాట్ల సోలార్ ప్లాంట్, రైల్వే స్టేషన్ వద్ద మల్టీ లెవల్ కార్ పార్కింగ్ పనులను పూర్తి చేయడానికి అధికారులు కసరత్తు చేస్తున్నారు. కార్ పార్కింగ్ ప్రాజెక్టు కోసం రూ. 74.30 కోట్లు కేటాయించగా, ఇప్పటివరకు రూ. 21.64 కోట్లు ఖర్చయ్యాయి. ఈ పనులను హైదరాబాద్‌కు చెందిన సంస్థలకు అప్పగించేలా సంప్రదింపులు జరుపుతున్నారు.

## ఆగి ఉన్న లారీని ఢీకొన్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు

### ఒకరు మృతి - పలువురికి గాయాలు





**పెళ్లకూరు, సూర్య వాస్తవం:** తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం తాల్వాయిపాడు సమీపంలో జాతీయ రహదారిపై శుక్రవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఆగి ఉన్న లారీని ప్రైవేట్ ట్రావెల్స్‌కు చెందిన బస్సు ఢీకొనడంతో ఒకరు మృతి చెందగా, పలువురు ప్రయాణికులు గాయపడ్డారు. పోలీసుల వివరాల ప్రకారం, బెంగళూరు నుండి నెల్లూరుకు సుమారు 38 మంది ప్రయాణికులతో వెళు న్న జబ్బార్ ట్రావెల్స్ బస్సు తాల్వాయిపాడు వద్ద సర్వీస్ రోడ్డుపై ముందుగా ఆగి ఉన్న లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న ఒకరు ఘటన స్థలంలోనే మృతి చెందగా, పలువురికి గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న నాయుడుపేట రూరల్ సిఐ సంగమేశ్వరరావు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని వెంటనే నాయుడుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి గల కారణాలపై విచారణ కొనసాగుతోంది.

**నిర్లక్ష్యమే కారణమా?**

ప్రాథమికంగా డ్రైవర్ నిర్లక్ష్యం లేదా అధిక వేగం కారణంగా ఈ ప్రమాదం జరిగినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.

### కౌన్సిల్ తీర్మానం మేరకు

## సిసి రోడ్, యూజీడి నిర్మాణ పనులు

### సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు చేపడతాం

**మాజీ మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహార్ రెడ్డి**



**పులివెందుల సూర్య వాస్తవం:** పులివెందుల నారాయణ కాలేజ్ ప్రాంతంలో యుజీడి, సిసి రోడ్ వంటి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని మాజీ మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి హామీ ఇచ్చారు. పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో నారాయణ కాలేజీ సమీపంలో ఉన్నటువంటి ఆ ప్రాంతవాసులు సీసీ రోడ్డు నిర్మాణం యు జి డి సమస్యలను మాజీ మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి దృష్టికి గతంలో తీసుకరావడం జరిగింది. ఈ సమస్యలపై కౌన్సిల్ తీర్మానం మేరకు ప్రారంభించడం జరిగిందని, సిసి రోడ్లు, యు జి డి పనులను నిర్వహించేందుకు చర్యలు చేపడుతున్నామని ప్రజలకు సేవలు అందించేందుకు పదవులే అవసరం లేదని ఈ సందర్భంగా వైయస్ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పులివెందుల పట్టణ వైకాపా అధ్యక్షుడు హల్ గంగాధర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు పార్లపల్లి కిషోర్, వైసిపి నాయకులు తోటం శెట్ట హరి, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### వైసీపీ రాష్ట్ర బీసీ విభాగం ఉపాధ్యక్షులుగా

## వల్లెపు వరప్రసాద్ నియామకం

### సేవలను గుర్తించి కీలక బాధ్యతలు అప్పగించిన జగన్ మోహన్ రెడ్డి

### హర్షం వ్యక్తం చేస్తున్న వైసీపీ శ్రేణులు

**అధిష్టానం నమ్మకాన్ని నిలబెట్టుకుంటా పార్టీ బలోపేతమే లక్ష్యం**

**పులివెందుల మున్సిపల్ మాజీ చైర్మన్ వి.వరప్రసాద్**



**పులివెందుల సూర్య వాస్తవం:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో కీలక పదవుల భర్తీలో భాగంగా పులివెందులకు చెందిన ప్రముఖ నాయకుడు వల్లెపు వరప్రసాద్ కు కీలక బాధ్యతలు దక్కాయి. వైఎస్సార్‌సీపీ అధినేత,మాజీ ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వరప్రసాద్‌ను పార్టీ రాష్ట్ర బీసీ విభాగం ఉపాధ్యక్షు లుగా నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. వైఎస్సార్ జిల్లా పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన వరప్రసాద్ పార్టీ స్థాపన నుండి జగన్ మోహన్ రెడ్డి వెన్నంటి ఉంటూ క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారు. ఆయన సేవలను గుర్తించిన అధిష్ఠానం రాష్ట్రస్థాయిలో ఈ పదవిని అప్పగించింది. ?వల్లెపు వరప్రసాద్‌కు రాష్ట్ర స్థాయి పదవి దక్కడం పట్ల పులివెందుల నియోజకవర్గ వైసీపీ నాయకులు,కార్యకర్తలు మరియు బీసీ సంఘాల నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన జగన్ మోహన్ రెడ్డికి,సహకరించిన జిల్లా నేతలకు వరప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. బీసీల సంక్షేమం మరియు పార్టీ బలోపేతం కోసం అంకితభావంతో పనిచేస్తానని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

### చంద్రబాబు కంటే

## పెద్ద వెన్నుపోటు దారుడు బీటెక్ రవి

### రైతులకు చిత్తశుద్ధితో

### మంచి చేసే ఆలోచన బీటెక్ రవి కలగాలి

**లింగాల మండల వైసీపీ నాయకులు పులివెందుల సూర్య వాస్తవం:** టీడీపీ 2014 నుంచి ఇప్పటి వరకు 7 ఏళ్లు అధికారం లో ఉన్నా , రైతుల కోసం ఏమి చేశారో, ఈ పులివెందులకు ఏమి వెలగపెట్టారో చంద్రబాబు కంటే పెద్ద వెన్నుపోటు దారుడు బీటెక్ రవి సమాధానం చెప్పాలని లింగాల మండల కన్వీనర్ బాబు రెడ్డి, రైతు విభాగం అధ్యక్షులు చంద్రశేఖర రెడ్డి, మురారిచింతల మాజీ సర్పంచ్ బాబా హుస్సేన్, గుణకణపల్లి మాజీ సర్పంచ్ సూర్యనారాయణ రెడ్డి, బీటెక్ రవి పై ధ్వజమెత్తారు. శుక్రవారం పులివెందుల జగన్ క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడు తూఒకప్పుడు తుంగభద్ర నీటిని మన ప్రాంతానికి తరలించాలంటే తుంపర డీప్ కట్ వద్ద రైతులు నిద్ర మేల్కొని పడిగాపులు కాసి ఒక్క టీఎంసీ నీళ్లు తెచ్చుకో వడం కూడా గగనం అయ్యేది... ఎంపీ అవినాష్ రెడ్డి మన నీటి వాటా కోసం అనంతపురం కలెక్టరేట్ వరకు పాదయాత్ర చేయడం జిల్లా రైతులకు తెలిసిందే, అలాంటి పరిస్థితి నుంచి ప్రతి రైతు ప్రతి ఎకరాకు నిశ్చింతగా వ్యవసాయం చేయగలగడానికి నేడు సీబీఆర్ లో 10 టీఎంసి ల పూర్తి స్థాయి సామర్థ్యం లో నీరు నింపుతున్నారు అంటే దానికి కారణం, వైయస్ జగన్ మోహన్ రెడ్డి, వైఎస్ అవినాష్ రెడ్డి కాదా,అలాగే గండికోట ప్రాజెక్టు 25టిఎంసి లకు పెంచి తద్వారా చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కు ఎత్తి పోతల ద్వారా నీరు తెచ్చిన ఘనత మరియు పులివెందుల ప్రాంతానికి కృష్ణా జలాలు తీసుకొచ్చిన ఘనత వైయస్ కుటుంబానిదే కదా,పులివెందుల ప్రజలు చంద్రబాబే పెద్ద వెన్నుపోటు దారుడు అనుకునేవారు..మైనింగ్ దోపిడీ పేకాట , కోడిపందేలు ,ఇసుక దోపిడీ,లిక్కర్ మాఫియా రూపం లో కోట్లు దోచుకొని దాచుకొనే నీవు నీ కుటుంబ సభ్యులు ఎక్కడ వాటా అడుగుతారో అని 15 లక్షలు పెట్టడానికి తల ప్రాణం తోకకి వచ్చింది అంటూ కాకమ్మ కబుర్లు చెప్పుతూ డబ్బులు లేవంటూ నీ సొంత అన్నదమ్ములకు చంద్రబాబు కంటే పెద్ద వెన్నుపోటు పొడుస్తున్నావు అని పులివెందుల ప్రజలే పూల అంగళ్ల వద్ద అనుకోవడం నీ దృష్టి కి రాలేదా, మొన్నటికి మొన్న



బియాండ్ తాతి రెడ్డి పల్లి పంప్ హౌస్ వద్ద ట్రాన్స్ఫార్మర్ మరమ్మత్తులకు గురి అయితే పట్టించుకున్న పాపాన పోలేదు, ఎంపీ ట్రాన్స్ఫార్మర్ తెస్తే దానికి కనెక్షన్ ఇచ్చి రైతులకు నీళ్లు ఇవ్వడాన్ని కూడా రాజకీయం చేసి చివరకు రైతులు ధర్నా చేస్తాం అంటే తప్ప దానికి కనెక్షన్ ఇచ్చిన పాపాన పోలేదు, ఇంతకంటే నువ్వు అడిగే సాక్ష్యం ఏముంది,ఇది మీ నీచ రాజకీయాలకు నిదర్శనం.రైతులు బాగుంటే అంతా మా చలువే అంటూ సంకలు గుద్దుకునే బీటెక్ రవి రైతులు ఇబ్బందిపడితే మాత్రం వారిని పట్టించుకునే దాఖలాలు ఉండవు,దాదాపు 2 మాసాలుగా మోటార్లు పనిచేయక ఇబ్బంది పడుతున్న రైతుల ఆవేదన, గోడు పట్టని బీటెక్ రవి మా ఎంపీ , మా నాయకులు వచ్చి అధికారులకు అల్టిమేటం ఇస్తే తప్ప ఆయనకు చలనం లేదు...పైగా ఎక్కడనుంచి ఏ పరిస్థితుల్లో సెల్ఫీ వీడియో తీసి ఏమి మాట్లాడావో కూడా తెలియని పరిస్థితి లో నువ్వు బోగస్ రవినా, లేక బుర్ర లేని రవి నా అర్థం అవ్వడం లేదు,సాగునీటి ఎత్తిపోతల పథకానికి సంబంధించి మొత్తం 69 మోటార్లు ఉంటే అందులో సగానికి సగం పనిచేసిన ప్రతి ఎకరాకు సాగునీరు అందించే పరిస్థితి నెలకొంటే అవి బాగుచేయించలేక ఎక్కడో ఉప్పలూరు , కలసపాడు గ్రామ అవసరాల కోసం అధికారుల అనుమతి తో ఇచ్చిన మోటార్ ల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉంది,గత ఏడాది ఏప్రిల్ మాసం లో ఈదురు గాలులకు లింగాల అరటి రైతు కుదేలు అయితే ఈ ప్రభుత్వానికి గానీ బీటెక్ రవి కి గానీ కనీసం చీమ కుట్టినట్లు అయిన చలనం లేదు కనీసం ఏడాది దాటిన కూడా ఒక్క రైతుకు కూడా నయా పైసా పరిహారంగా ఇవ్వలేదు , కోతలు తప్ప చేతలు లేని దద్దమ్మ ప్రభుత్వం ఈ కూటమి ప్రభుత్వం....గతం లో టీడీపీ అధికారం లో ఉన్నప్పుడు ఎన్ని నిరసనలు చేసినా శనగ రైతులకు భీమా చెల్లించకపోతే 2019 లో జగన్ అధికారంలోకి రాగానే జిల్లా రైతులకు పంట భీమా అందించడం మర్చిపోయావ,అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఏ తప్పు చేయకపోయినా మా పార్టీ వారిపై అక్రమకేసులు పెట్టి జైళ్లకు పంపే నీకు అధికారాన్ని వినియోగించి పాడైపోయిన మోటార్ లను మరమ్మత్తులు చేయించలేని దుస్థితి లో మీ పాలన కొనసాగుతోంది.

వివేకా హత్యకేసులో సుప్రీమ్ కోర్టు లో అవినాష్ రెడ్డి కి క్లీన్ చిట్ లభించిన, ఇదే కేసు అడ్డుపెట్టుకుని నువ్వు, షర్మిలమ్మ జిల్లా అంత తిరిగి ఓటమి పాలైన ఇంకా పదే పదే వివేకా హత్యకేసు గురించి మాట్లాడుతూ రాజకీయంగా పబ్బం గడుపుకోవడం ప్రజలు చీదరించు కుంటున్నారు.రైతు కుటుంబం నుంచి వచ్చిన కుటుంబం కాబట్టి వైయస్ కుటుంబం రైతుల బాధ, ఆవేదనను గుర్తించి కష్టాల్లో ఉన్న రైతన్నను ఆదుకోవడం కోసం స్వంత నిధులు పెట్టడానికి కూడా వెనుకాడటం లేదు ,ఇకనైనా నీచ రాజకీయాలు మానుకొని రైతులకు చిత్తశుద్ధితో మంచి చేసే ఆలోచన బీటెక్ రవి చేయాలని హితవు పలికారు. ఈకార్యక్రమం లో , వైసీపీ నాయకులు నాగేంద్ర రెడ్డి, భూపాల్ రెడ్డి, గంగాధర్ రెడ్డి, నాగేశ్వర రెడ్డి మరియు సుబ్బారెడ్డితదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాలలో

## వడగాలులపై అవగాహన కార్యక్రమం

**పులివెందుల సూర్య వాస్తవం:** పులివెందుల నగరిగుట్ట లోని ఆది ఆంధ్ర క్రిస్టియన్ కాలనీలో గల ఎంపీపీ స్కూల్ నందు వడగాలులు–తీసుకోవలసిన జాగ్రత్తలు “ పై శానిటేషన్ సెక్రటరీలు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ సెక్రటరీ గౌస్ మాట్లాడుతూ పిల్లలు నీడలో మాత్రమే ఆడుకోవాలి అని, వదులుగా ఉండే దుస్తులను ధరించాలని, అత్యవసరమైతే తప్ప ఎండలో బయటికి వెళ్ళకూడదనీ,వెళ్లేటప్పుడు గొడుగు , టోపీ వంటివి తప్పనిసరిగా తీసుకెళ్లాలని సూచించారు. అనంతరం పాఠశాల హెడ్మాస్టర్ పవన్ కుమార్ మాట్లాడుతూ పిల్లలు ఈ ఎండాకాలం లో మంచి నీరు ఎక్కువుగా తాగాలి అనీ మజ్జిగ, దోసకాయ,పుచ్చకాయ వంటి పదార్థాలలో తీసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం డేవిడ్ శ్యాంబాబు మాట్లాడుతూ ఎండలో తిరగడం వలన ఒంటిలో ఉన్న నీరు బయటకు ఎక్కువ పోయి డి హైడ్రేషన్ తో కండ్లు తిరిగే అవకాశం ఉంటుందని ఎక్కువ తలనొప్పి, కళ్ళు తిరగడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్ను సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల



ఉపాధ్యాయులు సురేఖ, లక్ష్మీ నరసమ్మ,కమలాదేవి,రాజమ్మ శానిటేషన్ సెక్రటరీలు నరసింహారెడ్డి, డేవిడ్, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.



### వరి కొనుగోలు కేంద్రాలను

## వెంటనే ఏర్పాటు చేయాలి

### ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి

**పులివెందుల రూరల్ సూర్య వాస్తవం:** రబీ సీజన్‌లో వరి సాగు చేసిన రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని వెంటనే వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం బద్వేలు రైతులు ఎంపీని కలిసి,పంట చేతికి వచ్చే సమయం దగ్గర పడుతున్నా కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో జాప్యం జరుగుతోందని,తద్వారా తాము ఇబ్బందులు పడుతున్నామని విన్నవించారు. ?రైతుల విజ్ఞప్తిపై ఎంపీ తక్షణమే స్పందించారు. ఫోన్ ద్వారా జిల్లా కలెక్టర్ తో మాట్లాడి సమస్య తీవ్రతను వివరించారు.రైతులు ఆందోళన చెందకుండా ప్రభుత్వం ద్వారా మద్దతు ధర కల్పించేలా కొనుగోలు కేంద్రాలను వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఎంపీ ఆదేశాలపై స్పందించిన కలెక్టర్,త్వరలోనే జిల్లా వ్యాప్తంగా వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. తమ సమస్యపై సానుకూలంగా స్పందించిన ఎంపీకి రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

### సమాజ సమానత్వం కోసం
## పాటుపడిన వ్యక్తి అంబేద్కర్
### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణలో ఎంపీ





**బద్వేల్ సూర్య వాస్తవం:** సమాజ స్థాపన, సామాజిక న్యాయం, మరియు సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు. ఆయన భారత రాజ్యాంగ నిర్మాతగా, సంఘ సంస్కర్తగా, విద్యావేత్తగా, మరియు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చరిత్రలో నిలిచిపోయారని జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. అంబేద్కర్ విగ్రహ నిర్మాణ కమిటీ ఆహ్వానం మేరకు శుక్రవారంబద్వేలు పట్టణంలో ఏర్పాటుచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా బద్వేల్ నియోజకవర్గం ప్రజలు అభిమానులు దృశ్యాల్వా గజమాలతో ఎంపీ అవినాష్ రెడ్డికి సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద ఎంపీ అవినాష్ రెడ్డి,ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధా, ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎంపి అవినాష్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగం వల్ల ప్రతి ఒక్కరు ఎంతో స్వేచ్ఛగా తిరుగుతున్నారు అంటే ఆ గొప్పతనం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వలనే అనివారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గ ప్రజలు అభిమానులు వైసీపీ శ్రేణులు అంబేద్కర్ విగ్రహ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

### వేంపల్లె మండలానికి హ్యూమన్ రైట్స్ అధ్యక్షుడిగా
## దివాకర్ రెడ్డి నియామకం



**వేంపల్లె సూర్య వాస్తవం:** హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్ వేంపల్లె మండల అధ్యక్షుడిగా వల్లూరు దివాకర్ రెడ్డిని నియమించారు. జాతీయ అధ్యక్షుడు నందం నరసింహా రావు ఆదేశాల మేరకు, కడప జిల్లా అధ్యక్షుడు ముని యాదవ్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దివాకర్ రెడ్డి మాట్లాడుతూ, పేదలు మరియు బలహీన వర్గాలపై జరుగుతున్న అన్యాయాలపై కఠినంగా పోరాడతానని తెలిపారు. గ్రామస్థాయిలో ప్రజల హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తానన్నారు. అక్రమాలు, అవినీతి ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేస్తూ, బాధితులకు న్యాయం చేయడం తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

### విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో
## అరటి తోట దగ్ధం



### రూ.15 లక్షల రూపాయలు పంట నష్టం
**బాధితురాలిని ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేసిన జడ్పిటిసి రవి కుమార్ రెడ్డి**

**వేంపల్లె సూర్య వాస్తవం:** విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అరటి తోట దగ్ధమై దాదాపు 15 లక్షల రూపాయలు నష్టం వాటిల్లిందని బాధితురాలు ఆకుమల్లు రాములమ్మ వాపోయింది. మండలంలోని గిడ్డంగివారిపల్లె గ్రామానికి చెందిన ఆకుమల్లు రాములమ్మ కు వేముల మండలం, మీదిపెంట గ్రామంలో ఉన్న 3 ఎకరాల పొలంలో అరటి చెట్లు నాటింది. తొలికాపు పంట చేతికి వచ్చే సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అవ్వడంతో అరటి గెలలు పూర్తిగా కాలిపోయాయి. అరటి గెలలతో పాటు డ్రిప్ పరికరాలు, పైపులు కూడా పూర్తిగా కాలిపోయాయి. అరటి పంట చేతికి వచ్చే సమయంలో ఇలా జరగడంతో బాధితురాలు ఆకుమల్లు రాములమ్మ కన్నీరుమున్నీరుగా విలపిస్తోంది. దాదాపు 15 లక్షల రూపాయలు నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేసింది. ఈ విషయం పై వేంపల్లె జడ్పిటిసి మాచిరెడ్డి రవి కుమార్ రెడ్డి స్పందించారు. ప్రభుత్వం వెంటనే బాధితురాలు ఆకుమల్లు రాములమ్మ ను ఆదుకొని నష్ట పరిహారం అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

### ప్రజలను దోచుకుంటున్న కార్పొరేట్ ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలి



**పత్తికొండ టౌన్ - సూర్య వాస్తవం :** పత్తికొండ పట్టణంలోని చదువుల రామయ్య భవనం నందు అఖిల భారత యువజన సమైక్య ఆధ్వర్యంలో మీడియా సమావేశం పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీరాములు పాల్గొనడం జరిగినది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ రాష్ట్రంలో మెడికల్ మాఫియా రాష్ట్రవ్యాప్తం ప్రజలను రోగాలు పేరుతో దోచుకుంటున్నారని రాష్ట్ర ప్రభుత్వాలు చూస్తూ చూడనట్లు ప్రజలు జేబులు ఖాళీ చేస్తున్న కార్పొరేట్ ఆసుపత్రులపై చర్యలు తీసుకోవడం లేదని దోపిడీ అరికట్టడంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోజు ఎన్నికల్లో యువతకు పెద్దపీట చేస్తామని ఎన్నికల్లో ఇచ్చినటువంటి నిరుద్యోగ భృతి మర్చిపోయారా తక్షణమే అమలు చేయాలని యువత మేలుకోవాలని నిరుద్యోగ భృతి అయిన ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని వారు మాట్లాడటం జరిగినది పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడానికి విజయవంతం చేయవలసిందిగా వెళ్లిపోవడం జరిగినది ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సెక్రెటరీ కారుమంచి గారు ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు హనుమేష్ సహాయ కార్యదర్శి రమేషు వైఫ్ మండల కార్యదర్శి అల్తాఫ్ మోహన్ పెద్దయ్య సాయి రవి తదితరు పాల్గొనడం జరిగినది.

### ప్రభుత్వ వైద్య కళాశాలలను
## ప్రైవేటుపరం చేయడం మానుకోవాలి
**డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి**



**వేంపల్లె సూర్య వాస్తవం:** ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటుపరం,కార్పొరేట్ పరం చేయడం మానుకోవాలని కూటమి ప్రభుత్వానికి రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం వేంపల్లి లో మీడియా సమావేశంలో తులసి రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేయడం వల్ల ప్రతిభావంతులైన పేద విద్యార్థులు వైద్య విద్యకు దూరమవుతారని, సంబంధిత ఆసుపత్రుల్లో రోగులు ఉచిత వైద్యానికి నోచుకోరని అన్నారు. ఈ చర్య ప్రతిభకు పాడె కట్టడం పసిడి కి పట్టాభిషేకం చేయడమే అవుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడైన స్వర్గీయ రామారావు వైద్య విద్యను ప్రైవేటుపరం చేయడాన్ని పూర్తిగా వ్యతిరేకించే వారని తులసి రెడ్డి గుర్తు చేశారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో 17 ప్రభుత్వ వైద్య కళాశాలలు మంజూర య్యాయి. అందులో ఆరు కళాశాలలు విజయనగరం, రాజమండ్రి, ఏలూరు,నంద్యాల, మచిలీపట్నం, పాడేరు గత ప్రభుత్వ హయాంలోనే ప్రారంభమై ప్రభుత్వ రంగంలో నిర్వహించబడుతున్నాయి. పిడుగురాళ్ల ప్రభుత్వ వైద్య కళాశాలను ప్రభుత్వ రంగంలోనే ఈ విద్యా సంవత్సరం 2026-27లో ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మిగిలిన 10 వైద్య కళాశాలలు పులివెందుల, ఆదోని, పెనుగొండ, మదనపల్లి, మార్కాపురం,బాపట్ల,పాలకొల్లు,అమలాపురం, నర్సీపట్నం, పార్వతీపురం వీటిని ప్రైవేట్ పరం చేయాలని చంద్రబాబు ప్రభుత్వం నిర్ణయించడం దురదృష్టకరమని తులసి రెడ్డి అన్నారు. ఈ కళాశాలలను నిర్మించేందుకు, నిర్వహించేందుకు ప్రభుత్వం వద్ద డబ్బులు లేవని చంద్రబాబు ప్రభుత్వం చెప్పడం కేవలం సాకు మాత్రమే. ఈ పది కళాశాలల్లో అన్నిటికీ భూమిని సేకరించడం జరిగింది. భవనాలు వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయి. కేవలం 5000 కోట్ల రూపాయలు ఖర్చు పెడితే ఈ పది ప్రభుత్వ వైద్య కళాశాలలు పూర్తి అవుతాయి నాబార్డు ఈ పది కళాశాలలకు ఆర్థిక సహాయం చేసేందుకు ఒప్పందం కూడా కుదుర్చుకున్నది. రాష్ట్ర బడ్జెట్ 2026-27 కు సంబంధించి మూడు లక్షల 33 వేల కోట్ల రూపాయలు. అందులో 5000 కోట్ల రూపాయలు చాలా స్వల్పం. కాబట్టి ప్రభుత్వం దగ్గర డబ్బులు లేనందువల్ల ప్రైవేట్ వ్యక్తులకు, సంస్థలకు అప్పగించాలని నిర్ణయించామని ప్రభుత్వం చెప్పడం హాస్యాస్పదమని తులసి రెడ్డి అన్నారు. పులివెందుల ప్రభుత్వ వైద్య కళాశాలకు సంబంధించి దాదాపు నూరు కోట్ల రూపాయలు విలువ చేసే 50 ఎకరాల భూమిని ప్రభుత్వం సేకరించడం జరిగింది . భవనాల మీద,మౌలిక సదుపాయాల మీద 412 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది. 625 పడకల ఆసుపత్రి భవనాలు పూర్తయ్యాయి. నర్సింగ్ కాలేజీ భవనాలు నూరు శాతం పూర్తయ్యాయి. కళాశాలకు సంబంధించిన భవనాలు 70 శాతం పూర్తి అయ్యాయి. మిగతా మౌలిక సదుపాయాలు 70 శాతం పూర్తయ్యాయి. ప్రిన్సిపాల్, సూపరింటెండెంట్, హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్స్,60 మంది డాక్టర్లు,70 మంది నర్సులు,130 మంది ఇతర సిబ్బంది గత ప్రభుత్వ హయాంలోనే నియమించడం జరిగింది. నేషనల్ మెడికల్ కమిషన్ వారు క్షేత్రస్థాయిలో పరిశీలించి వసతి సౌకర్యము, ఫ్యాకల్టీ ఉన్నాయని నిర్ధారణకు వచ్చి 2024 -25 విద్యా సంవత్సరానికి 50 ఎంబిబిఎస్ సీట్లు మంజూరు చేయడం జరిగింది. కానీ దురదృష్టవశాత్తు సౌకర్యం లేదు, ఫ్యాకల్టీ లేదు కాబట్టి ఈ 50 సీట్లు మాకు వద్దు అని చంద్రబాబు ప్రభుత్వం నేషనల్ మెడికల్ కమిషన్కు లేఖ రాయడం జరిగింది . ఈ కారణంగా 2024 -25 లో 50 ఎంబిబిఎస్ సీట్లు,2025- 26 లో 150 ఎంబిబిఎస్ సీట్లు, 24 పీజీ సీట్లు, 2026-27 లో 150 ఎంబీబీఎస్ సీట్లు,24 పీజీ సీట్లు ఒక పులివెందుల ప్రభుత్వ వైద్య కళాశాలలోనే కోల్పోవడం జరిగింది. ఇప్పటికైనా పై 10 ప్రభుత్వ వైద్య కళాశాలను ప్రైవేటుపరం చేయాలన్న నిర్ణయాన్ని ఉపసంహరించుకుని,ప్రభుత్వ రంగంలోనే వీటిని ఈ విద్యా సంవత్సరంలోనే ప్రారంభించాలని,లేకపోతే ప్రభుత్వం ప్రజా వ్యతిరేకతకు గురికావాల్సి వస్తుందని తులసి రెడ్డి హెచ్చరించారు.

### మలేరియా రహిత సమాజమే మన లక్ష్యం
## పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత
**ఆర్డీవో చిన్నయ్య**



**పులివెందుల - సూర్య వాస్తవం:** పులివెందుల, ప్రపంచ మలేరియా దినోత్సవం (ఏప్రిల్ 25) పురస్కరించుకుని, “ఇప్పుడు మనం సాధించగలం - ఇప్పుడు మనం తప్పక సాధించాలి” అనే నినాదంతో పులివెందుల రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్డీవో.చిన్నయ్య ని జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఖాజా మౌనిద్దీన్ , బాకరాపురం వైద్యాధికారి డాక్టర్ శాంత కుమార్, సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య కలిసి దోమల నియంత్రణలో అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయం మరియు సహకారం ఉండేలా చూడాలని ఈ సందర్భంగా వారు ఆర్డీవో ని కోరారు. ఈ సందర్భంగా ఆర్డిఓ చెన్నయ్య మాట్లాడుతూ చిన్నయ్య మలేరియా నిర్మూలన అనేది కేవలం ఆరోగ్య శాఖ బాధ్యత మాత్రమే కాదు, అది ఒక సామాజిక బాధ్యత. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్త వహించాలని, రాత్రి వేళల్లో తప్పనిసరిగా దోమతెరలు వాడాలని ఆయన తెలిపారు. అనంతరం డాక్టర్ ఖాజా మౌనిద్దన్ (డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ):లి పులివెందుల డివిజన్ వ్యాప్తంగా ఈ ఏడాది ఇప్పటివరకు ఒక్క మలేరియా కేసు కూడా నమోదు కాలేదని, వ్యాధి పూర్తిగా అదుపులో ఉందని తెలిపారు. మలేరియాను శాశ్వతంగా తరిమి కొట్టేందుకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నా మని, ఏప్రిల్ 25 శనివారం నాడు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో అవగాహన ర్యాలీలు నిర్వహిస్తామని చెప్పారు. డాక్టర్ శాంత కుమార్ వైద్యాధి కారి చలిజ్వరం, తలనొప్పి వంటి లక్షణాలు ఉంటే ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించి రక్త పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని పరీక్షలు, మందులు ఉచితంగా లభిస్తాయని తెలిపారు. సిద్దయ్య సబ్ యూనిట్ అధికారి క్షేత్రస్థాయిలో నిరంతరం లార్వా నిర్మూలన చర్యలు మరియు ఫీవర్ సర్వేలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి శుక్రవారం ‘ఫ్రైడే-డ్రైడే’ కార్యక్రమం ద్వారా నీటి నిల్వలను తొలగించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ సిబ్బంది నరేష్, గంగశేఖర్, సూర్య, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

### సొంత నిధులతో గ్రంథాలాయానికి రాము పుస్తకాల వితరణ
## పోటీ పరీక్షలకి సిద్ధమయ్యే విద్యార్థులు పుస్తకాలను సద్వి నియోగం చేసుకోవాలి



**వేముల సూర్య వాస్తవం:** నిరుద్యోగ యువత ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు అండగా నిలిచేందుకు వినూత్న నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జాబ్ క్యాలెండర్ని దృష్టిలో పెట్టుకుని, అభ్యర్థులకు అవసరమైన దాదాపుగా లక్ష రూపాయల విలువైన పుస్తకాలను తన సొంత నిధులతో వేల్పుల గ్రంథాలాయానికి బహు కరించాడు. వీటిలో పోలీస్, డి ఎస్ సి , గ్రూప్ 1, గ్రూప్ 2, ఏపీపీఎస్సీ ఏ ఈ ఈ (సివిల్, ఎలక్ట్రికల్ ), ఏపీ జెన్కో, ఏపీ ట్రాన్స్కో, ఏపీ డిస్కమ్ ఏ ఈ ఈ , కి సంబంధించిన పుస్తకాలు వున్నాయి. అలాగే ఆల్ ఎంట్రన్స్ కి సంబందించిన పుస్తకాలు అందుబాటులో ఉంచారు .అనగా ఏపి పాలీసెట్,ఏపి ఈసెట్, ఏ పి ఎంసెట్, నీట్, ఐఐటి అడ్వాన్స్ మెయిన్స్ కు సంబంధించి కూడా అందుబాటులో ఉంచారు . పెద్దలకి, పిల్లలకి, ముసలి వాళ్లకి వినోదాన్ని, విజ్ఞానాన్ని అందించే పుస్తకాలు కూడా ఇవ్వడం జరిగింది.

**విద్యార్థులకి పిలుపు :**
ఈ సందర్భంగా వేల్పుల రాము మాట్లాడుతూ నిరుద్యోగ యువత ఆర్థిక ఇబ్బందుల వళ్ళ ఖరీదైన పుస్తకాలు కొనుగోలు చేయలేక ఇబ్బంది పడకూడదనే ఉద్దేశ్యంతో, పోటీ పరీక్షలకి సిద్ధమయ్యే విద్యార్థులు ఈ పుస్తకాలను సద్వి నియోగం చేసుకుని, ఉన్నత ఉద్యోగాలు సాధించి వేల్పులకు, మండలానికి మంచి పేరు తేవాలని కోరారు.

### బీసీ గళం పోస్టర్లను విడుదల కార్యక్రమం



**గుత్తి సూర్య వాస్తవం:** గుత్తి పట్టణంలో ఆర్ అండ్ బి బంగ్లా నందు గుంతకల్లు నియోజ కవర్గం సమన్వయకర్త,మాజీ శాసన సభ్యులు వై.వెంకటరామిరెడ్డి ఆదేశా ల మేరకు వైస్సార్సీపీ బీసీ సెల్ గుం తకల్లు నియోజకవర్గం అధ్యక్షులు పె ద్దినేని రంగనాయకులు గుత్తి టౌన్ మండల బీసీ సెల్ అధ్యక్షులు వాల్మీ కి పవన్ కుమార్ బిందె (కొత్త పేట సురేష్)అధ్యక్షతన బీసీలకు కూట మి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీల అమలు కోసం బీసీ గళం పేరుతో ఈనెల 26 వ తేదీన అనం తపురం లలితా కళపరిషత్ లో జరి గే బీసీ గళం సమావేశానికి సంబంధించిన పోస్టర్లను విడుదల కార్యక్ర మం చేయడం జరిగింది. ఈనెల 26వ తేదీన బీసీ గళం మీటింగ్ భారీ సక్సెస్ చేయాల ని బీసీల సమస్యపై పోరడుదామని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్య క్రమంలో గుత్తి మండల కన్వీనర్ గం గరాజు మాజీ పట్టణ మండల కన్వీనర్లు హుస్సేన్ పీరా గోవర్ధన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి ప్రవీణ్ కుమార్, యాదవ్ జిల్లా నాయకుల గురు ప్ర సాద్ యాదవ్,రంగస్వామి,రైతు సంఘం నియోజకవర్గం అధ్యక్షులు బా బు రావు యాదవ్,మాజీ కౌన్సిలర్లు వాల్మీకి శివరాం,వరదరాజులు,కెవి రమణ, నరేష్,దస్తగిరి,గుత్తి టౌన్ వై స్ ప్రెసిడెంట్ ఖురేషి మున్వర్ (ము న్నా)గుత్తి టౌన్ మైనార్టీ అధ్యక్షుడు ఖురేషి అన్వర్,గుత్తి టౌన్ సెక్రెట రీలు గోపీనాథ్ రెడ్డి,బళ్లారి హరినాథ్ రెడ్డి, 25వ వార్డు హరిబాబు,గుత్తి మండ ల మేధావుల ఫోరమ్ అధ్యక్షుడు మాచినేని ప్రసాద్,గుత్తి టౌన్ ఎస్సి సె ల్ కన్వీనర్ మల్లికార్జున,గుత్తి టౌన్ సోషల్ మీడియా వైస్ ప్రెసిడెంట్ లు చెన్నాజీ,కమ్మర మురళి ఆచారి,పు లట్ల సునీల్ కుమార్,గుత్తి టౌన్ సం స్కృతి విభాగ కన్వీనర్ పోలీస్ అబ్దుల్,గుత్తి మున్సిపాలిటీ మున్సి పల్ వింగ్ వైస్ ప్రెసిడెంట్ అరుణ్ కు మార్,గుత్తి మున్సిపాలిటీ వాలంటీ ర్ వింగ్ అధ్యక్షుడు శివ,కొత్తపేట వై సీపీ నాయకులు డీలర్ వెంకట్రాముడు, ఫిల్డ్ అసిస్టెంట్ సుధాకర్,డి సురే ష్,బేతపల్లి చిన్న పూలప్ప,బీసీ నా యకుడు కోట వెంకటేష్, వాల్మీకి అ నిల్ కుమార్,ఆటో ఆరిఫ్,గౌస్ పూల మస్తాన్,చాకలి హరిబాబు,బెస్తచిరు బీసీ సెల్ నాయకులు,పార్టీ నాయ కులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

### ప్రజా సమస్యలు పరిష్కరించడమే

# కూటమి ప్రభుత్వ లక్ష్యం

**- లక్కిరెడ్డిపల్లి మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్**



**లక్కిరెడ్డిపల్లి సూర్య వాస్తవం:** ప్రజా సమస్యల పరిష్కరించడమే కుటుంబ ప్రభుత్వ లక్ష్యమని లక్కిరెడ్డిపల్లి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు యనమల మదన్ మోహన్ పేర్కొన్నారు. శుక్రవారం లక్కిరెడ్డిపల్లి మండలం పాలెం గొల్లపల్లి గ్రామంలో ఆయన విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని ప్రజల సమస్యలు పరిష్కరించడం కోసం రాష్ట్ర రవాణా,యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు వారి సోదరుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు తెలుసుకొని వీలైనంత తొందరగా అధికారులతో మాట్లాడి వారి సమస్యలు పరిష్కరించేటందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వం అనేక అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలు చేపట్టిందని కూటమి ప్రభుత్వంలో బడుగు మరియు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. మంత్రి సోదరులు ఇప్పటికె అనేక గ్రామాలలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారాని మంత్రి సోదరులు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు అనేకమంది ఆకర్షితులై తొందర్లోనే మంత్రి సోదరుల సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకునేటట్టు సిద్ధంగా ఉన్నారని యనమల మదన్మోహన్ తెలిపారు. ఇప్పటికె అనేక గ్రామాలలో వేసవి దృష్ట నీటి ఎద్దడి తలెత్తకుండా త్రాగునీరు మరియు సాగునీరుకి అవసరమైనటువంటి అనేక చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం గంగమ్మ ఆలయ చైర్మన్ సోడి వెంకటేశ్వర్లు యాదవ్, దళిత వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్కిరెడ్డిపల్లి ఓబులేసు, కోనంపేట సర్పంచ్ లక్ష్మీనారాయణ, క్లస్టర్ కో కన్వీనర్ బోనాల ధనుంజయ యూనిట్ ఇన్చార్జిలు బాలే పెద్ద రెడ్డయ్య యాదవ్, కావలి ఆంజనేయులు, గ్రామ అధ్యక్షుడు యోగాంజుల్ రెడ్డి, నాగమల్లయ్య నాయుడు, కదిరప్ప నాయుడు తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

## ఆర్ఎస్కే సిబ్బందికి 2 రోజుల ప్రకృతి వ్యవసాయ శిక్షణ




**లక్కిరెడ్డిపల్లి - సూర్య వాస్తవం న్యూస్:** లక్కిరెడ్డిపల్లె మండలంలోని రైతు సేవా కేంద్రం (ఆర్ఎస్కే) సిబ్బందికి 2 రోజులపాటు నిర్వహిస్తున్న ప్రకృతి వ్యవసాయ శిక్షణ కార్యక్రమం మొదటి రోజు విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా ఆర్ఎస్కే సిబ్బందికి ప్రకృతి వ్యవసాయం పద్ధతులపై విస్తృత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏడీఏ జయరాణి ప్రకృతి వ్యవసాయం యొక్క ప్రాముఖ్యత, ఉపయోగాలు మరియు లాభాలను విశదీకరించారు. తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందడం, నేల సారవంతం పెరగడం, రసాయనాల వినియోగం తగ్గడం ద్వారా పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని మరియు రైతుల ఆరోగ్యం కాపాడబడుతుందని తెలిపారు.మండల వ్యవసాయ అధికారి రాజకుమారి పీఎండ్స్ (వర్షాకాలానికి ముందస్తు విత్తనాల చల్లే విధానం) లక్ష్యాలపై వివరించి, మండలంలో ఎక్కువ మంది రైతులతో ఈ పద్ధతిని అమలు చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ విధానం ద్వారా వర్షాలు వచ్చిన వెంటనే పంటలు మొలకెత్తి మంచి దిగుబడులు ఇస్తాయని పేర్కొన్నారు.మండల మాస్టర్ ట్రైనర్ వెంకటరమణ ప్రకృతి వ్యవసాయంలో అమలు చేస్తున్న హాఫ్ మూన్ మోడల్, ఏ-గ్రేడ్ మోడల్, ఏటీఎం మోడల్ వంటి ముఖ్యమైన మోడళ్లను ప్రాక్టికల్ డెమోతో వివరించారు. ఈ మోడళ్ల ద్వారా వర్షపు నీటి సంరక్షణ, నేల తేమ నిల్వ, పంటల ఉత్పాదకత పెరుగుదల సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మాస్టర్ ట్రైనర్ వెంకటరమణ ఆర్ఎస్కే సిబ్బంది మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది హాజరై శిక్షణలో పాల్గొన్నారు.

## నేడు ఉమ్మడి జెడ్పీ సర్వసభ్య సమావేశం

### జెడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ వెల్లడి

**అనంతపురం - సూర్య వాస్తవం :** ఉమ్మడి అనంతపురం జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం జరగనుంది. అనంతపురంలోని జిల్లా పరిషత్ కార్యాలయ సమావేశ భవన్ లో జెడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ అధ్యక్షతన జరగనుంది.మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీలు, జెడ్పీటీసీ సభ్యులందరూ హాజరవుతారు.లి ఉమ్మడి జిల్లాలోని అన్ని శాఖల అధికారులు సమగ్ర నివేదికలతో హాజరు కావాలని చైర్ పర్సన్ గిరిజమ్మ ఆదేశించారు.







సి.ఎం నిర్వహించిన

### అగ్రికల్చర్ రివ్యూ మీటింగ్ లో పాల్గొన్న సీడ్స్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి

**డోన్- సూర్య వాస్తవం:** విజయవాడ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు వారి క్యాంప్ కార్యాలయం నందు నిర్వహించిన అగ్రికల్చర్ రివ్యూ మీటింగ్ కు హాజరైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ సంబంధిత చైర్మన్ లు , ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

### బండ్లపెంట దివానేసాహెబ్ దర్గా ఉరుసు ఉత్సవానికి

### సుగవాసి ప్రసాద్ బాబు కి ఆహ్వానం అందించిన కమిటీ సభ్యులు



**అన్నమయ్య బ్యూరో సూర్య వాస్తవం:** అన్నమయ్య జిల్లా, రాయచోటి పట్టణం బండ్లపెంటలో వెలిసిన శ్రీశ్రీశ్రీ హజరత్ సయ్యద్ యూసుఫ్ షా ఖాదిరి కుతుబ్ (దివానే సాహెబ్) దర్గా లో నిర్వహించనున్న 01-05-2026 గంధం కార్యక్రమం 02-05-2026 ఉరుసు ఉత్సవంకార్యక్రమాలకు హాజరుకావాలని కోరుతూ దర్గా కమిటీ సభ్యులు రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు, రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు గారిని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు షేక్ ఇషాక్, మహబూబ్ వలి, సాధిక్, ఉబెద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీఓ ఆధ్వర్యంలో

# ఘనంగా పంచాయతీ రాజ్ దినోత్సవ వేడుకలు




**ఉరవకొండ - సూర్య వాస్తవం:** పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా ఉరవకొండ గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమం లో ఎంపీడీఓ రవి ప్రసాద్ మాట్లాడుతూ జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఉరవకొండ మండల అభివృద్ధి మార్గంలో గ్రామ పంచాయతీలే కీలక పాత్ర పోషిస్తాయని, గ్రామీణ వ్యవస్థ పటిష్టంగా ఉన్నప్పుడే నిజమైన పురోగతి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. గ్రామాలే దేశాభివృద్ధికి పట్టుగొమ్మలు అనే సత్యాన్ని ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలి. ప్రజా ప్రభుత్వం అందుకు కట్టుబడి పనిచేస్తుంది. స్థానిక స్వపరిపాలనకు ప్రతీకలైన పంచాయతీలు బలంగా, సమర్థవంతంగా పనిచేసినప్పుడే ప్రజాస్వామ్యం బలపడుతుంది. భారత రాజ్యాంగంలోని 73వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా స్థానిక సంస్థలకు లభించిన స్వయం పరిపాలన హక్కులు ప్రజాస్వామిక వికేంద్రీకరణకు దిశానిర్దేశం చేశాయి. సామాజిక న్యాయం, సమగ్ర అభివృద్ధి లక్ష్యాల సాధనలో పంచాయతీ రాజ్ సంస్థలు సాధికారత, సామర్థ్యం, జవాబుదారీతనం పెంపొందించుకోవడం అత్యంత అవసరం.స్థానిక స్వయం పరిపాలన గ్రామీణ ప్రజల జీవితాల్లో సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక మార్పులతో పాటు స్వయం సమృద్ధి దిశగా గ్రామీణ భారతదేశాన్ని ముందుకు నడిపిస్తుంది" అని ఎంపీడీఓ పేర్కొన్నారు. పంచాయతీ పరిధిలో ప్రభుత్వ స్థలాల రక్షణపై ఎంపీడీవో రవి ప్రసాద్ జారీ చేసిన హెచ్చరికలు అత్యంత కీలకమైనవి. సొసైటీలు, కళ్యాణ మండపాలు, దేవాలయాలు, మరియు ట్రస్టుల కోసం కేటాయించిన భూములను ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యక్తిగత అవసరాలకు లేదా స్వంత లాభం కోసం ఉపయోగించకూడదు. ఇప్పటికే కొందరు వ్యక్తులు ఈ రకమైన పంచాయతీ స్థలాలను విక్రయించినట్లు అధికారుల దృష్టికి వచ్చింది. ఇలా చేయడం చట్టరీత్యా నేరం అని ఎంపీడీవో స్పష్టం చేశారు.? ప్రభుత్వ స్థలాలను అక్రమంగా విక్రయించిన వారితో పాటు, వాటిని కొనుగోలు చేసిన వారిపై కూడా కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి. ప్రజలకు సూచనలు: పంచాయతీ స్థలాలు ప్రజా ప్రయోజనాల కోసం కేటాయించబడినవి. వీటిని ప్రైవేటు వ్యక్తుల మధ్య క్రయవిక్రయాలు చేయడం చెల్లదు. ?ప్రజలు ఇళ్ల స్థలాలు లేదా ఇతర భూములు కొనుగోలు చేసే సమయంలో, అవి పంచాయతీకి లేదా ప్రభుత్వానికి చెందినవి కావని నిర్ధారించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. అక్రమాలకు పాల్పడితే కోర్టు కేసులు మరియు ఆస్తుల జప్తు వంటి పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఈ కార్యక్రమం లో ఏపిఓ సుజాత, సిఎఫ్ఎల్ సామ నాయక్ టెక్నికల్ అసిస్టెంట్స్ విజయ్ అఖిక్ ఇతర సిబ్బంది హాజరు అయ్యారు.

## ఘనంగా వాకర్స్ ఇంటర్నేషనల్

# 40వ ఆవిర్భవ సంబరాలు

**కడప /అన్నమయ్య బ్యూరో సూర్య వాస్తవం:** కడప జిల్లా రాజంపేట క్రీడా మైదానంలో శుక్రవారం వాకర్స్ ఇంటర్నేషనల్ 40వ ఆవిర్భావ సంబరాలు వాకర్స్ ఇంటర్నేషనల్ మ్యాగ్జైన్ ఎడిటర్ కొండూరు శరత్ కుమార్ రాజు, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కొండూరు శరత్ కుమార్ రాజు మాట్లాడుతూ వాకర్స్ ఇంటర్నేషనల్ స్థాపించి 40సంవత్సరాలు పూరతైనా సందర్భంగా వాకర్స్ ఇంటర్నేషనల్ లోగోను ఆవిష్కరించారు.ఆరోగ్యమే మహాభాగ్యమన్న మహానుబావుల మాటను నిజం చేస్తూ ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలంటే నడక ప్రధానమన్నారు.40సంవత్సరాల క్రితం వైజాగ్ బీచ్ లో అల్వర్ దాస్ స్థాపించి వాకర్స్ ఫౌండేషన్ ఎర్పాటు చేసి సభ్యులు స్వచ్చందంగా ఇచ్చిన విరాళాలతో అనేక సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. స్థానిక వాకార్స్ అసోసియేషన్ నుంచి ఒకే ఒక్క రోజు 108మందితో మహాత్మా గాంధీ ఫెలోషిప్ సభ్యత్వాలు నమోదు చేసి 10లక్షల 80,000 రూపాయలు నగదు ట్రస్ట్ కు అందజేసి ఒక రికార్డ్ సృష్టించిన ఘనత వాకార్స్ అసోసియేషన్ రాజంపేట సభ్యులకే చెందినది.

అనంతరం క్రీడామైదానంలో నడుస్తున్న 400 మందికి వాకర్స్ అసోసియేషన్ సభ్యులు మజ్జిగ పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో వాకార్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు కె. సుబ్బరామ రాజు, ట్రెజరర్ వెంకటయ్య నాయుడు,ఎంజిఫ్ సభ్యులు సుబ్బరాజు, రఘువీరారాజు, సుంకు సుధాకర్, మేడికొండు రవి నాయుడు, నాగరాజు గుప్తా, కొమ్మి రామచంద్ర నాయుడు దగ్గుపాటి రవి, కెఎంల్ నరసింహులు,గంగాధర్, సత్యం, శివరామ రాజు, డి. సుబ్బారాయుడు, శంకర్ రాజు, అరే వెంకట సుబ్బయ్య, జయచంద్ర రాజు,హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజరోగ్యం తో చెలగాటం ఆడితే సహించేది లేదు



### హోటళ్ళు,రెస్టారెంట్లు, బేకరీ లు దుకాణదారులు వినియోగదారులకు

### నాణ్యమైన ఆహార పదార్థాలు,శుచి శుభ్రత తో అందివ్వాలి

### నాణ్యతా ప్రమాణాలు పాటించకపోతే చర్యలు తప్పవు

**రాజంపేట మున్సిపల్ కమీషనర్ లక్ష్మీనారాయణ**

### జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి శమీమ్ భాషా

**కడప /అన్నమయ్య బ్యూరో సూర్య వాస్తవం:** జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆదేశాలతో రాజంపేట పట్టణంలోని పలు హోటళ్ళు,బేకరీ లు,స్వీట్ దుకాణాలలో సంయుక్తముగా ఆకస్మిక తనిఖీలు చేసిన మున్సిపల్ ఒజిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులుహోటల్,రెస్టారెంట్లు,బేకరీల యజమానులు అన్ని ఆహార నాణ్యతా ప్రమాణాలు పాటించాలని లేని యెడల చర్యలు తప్పవని హెచ్చరికఫుడ్ సేఫ్టీ లైసెన్స్ ఒట్రేడ్ లైసెన్స్ లు పరిశీలననిషేధిత ప్లాస్టిక్ కవర్లు వాడకం మరియు అపరిశుభ్ర వాతావరణం లో తిను బండారాలు ఉంచిన పలు బేకరీలు,హోటళ్ళ యజమానుల వద్ద నుండి ప్లాస్టిక్ కవర్లు సీజ్ చేసి,దాదాపు 11,000 జరిమానాలు విధింపుతనిఖీల్లో పాల్గొన్న జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి శమీమ్ బాషా,కమీషనర్ లక్ష్మీ నారాయణ,మున్సిపల్ అధికారులు మల్లికార్జున,రాము,నటరాజ్,హరిబాబు,రమేష్,ఫుడ్ సేఫ్టీ సిబ్బంది సీతారామయ్య పాల్గొన్నారు.

# పెద్ది..
# ఆ డేట్ వెనుక ఎన్నో ఆలోచనలు



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సానా కాంబినేషన్లో వస్తున్న 'పెద్ది' చిత్రంపై అంచనాలు భారీగా ఉన్న విషయం తెలిసిందే. ఈ సినిమా షూటింగ్ మొదలైనప్పటి నుండి రిలీజ్ డేట్ విషయంలో రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. మొదట జూన్ 4న సినిమా వస్తుందని ప్రచారం జరిగినా, లేటెస్ట్‌గా అందుతున్న సమా చారం ప్రకారం మేకర్స్ మరో డేట్‌ను ఖరారు చేశారు. కేవలం సెంటిమెంట్ కోసం కాకుండా, పక్కా బిజినెస్ లెక్కలతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.ఈ డేట్ మార్పు వెనుక ఉన్న అసలు కారణాలు ఇప్పుడు ఫిల్మ్ నగర్ లో ఆసక్తి కరంగా మారాయి. అసలు విషయం ఏంటంటే, 'పెద్ది' సినిమాను జూన్ 25న విడుదల చేయడానికి చిత్ర బృందం మొగ్గు చూపుతోంది. జూన్ మొదటి వారంలో స్కూళ్లు రీఓపెన్ అయ్యే హడావిడి ఉండటంతో ఫ్యామిలీ ఆడి యన్స్ థియేటర్లకు రావడం కష్టమని భావించి జూన్ 4 ఆప్షన్‌ను పక్కన పెట్టారు. అదే 25వ తేదీ అయితే నెలా ఖరు కావడంతో పాటు శాలరీలు పడే టైమ్, దీనివల్ల ఓపెనింగ్స్‌కు ప్లస్ అవుతుంది. అంతే కాకుండా యూఎస్ మార్కెట్‌లో జూలై వీకెండ్ అడ్వాంటేజ్ కూడా ఈ సినిమాకు కలిసి వస్తుంది. ఓవర్సీస్ వసూళ్లపై కన్నేసిన చరణ్ టీమ్, ఈ లాంగ్ రన్ స్ట్రాటజీతోనే జూన్ 25ను లాక్ చేసినట్లు సమాచారం. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ చివరి దశకు చేరు కుంది. ఇప్పటికే 90 శాతం చిత్రీకరణ పూర్తవ్వగా, మే మొదటి వారంలో శ్రుతి హాసన్‌తో ఒక స్పెషల్ ఐటెం సాంగ్ షూట్ చేయబోతున్నారు. జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండటం మరో విశేషం. రూరల్ స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ కథ బి, సి సెంటర్ల ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అవుతుందని మేకర్స్ నమ్ముతున్నారు. ల్ అందుకే ప్రమోషన్లకు కూడా తగినంత సమయం దొరికేలా జూన్ నెలాఖరును ఎంచుకున్నారు. వృద్ధి సినిమాస్, మైత్రీ మూవీ మేకర్స్ సంయుక్తంగా ఈ భారీ ప్రాజెక్టును నిర్మిస్తున్నాయి. రామ్ చరణ్‌కు 'ఆర్ఆర్ఆర్' తర్వాత గ్లోబల్ మార్కెట్ పెరిగినప్పటికీ, సోలో హీరోగా తన బాక్సాఫీస్ స్టామినాను నిరూపి ంచు కోవాల్సిన అవసరం ఉంది. బుచ్చిబాబు తన మార్క్ సెన్సిబిలిటీస్‌తో ఈ కథను చాలా ఇంటెన్సివ్‌గా తీర్చిదిద్దినట్లు తెలుస్తోంది.రెహమాన్ ఇచ్చే మ్యూజిక్, సినిమాలో ఉండే ఎమోషనల్ సీన్లు ఆడియన్స్‌కు కొత్త అనుభూతిని ఇస్తాయని టాక్. డిస్ట్రిబ్యూటర్లకు కూడా జూన్ 25 సేఫ్ డేట్ అని అనిపించడంతో, అందరూ ఈ డేట్‌కే ఓటు వేశారు. త్వరలోనే దీనిపై ఒక అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. మొత్తానికి 'పెద్ది' రిలీజ్ విషయంలో మేకర్స్ చాలా తెలివిగా అడుగులు వేస్తున్నారు. కేవలం హడావిడిగా సినిమాను థియేటర్లలోకి తీసుకురాకుండా, వసూళ్లు వచ్చే అవకాశం ఉన్న సమయాన్ని ఎంచుకున్నారు. షూటింగ్ పూర్తి చేసుకుని ప్యాచ్ వర్క్ కూడా ఫినిష్ చేస్తే, జూన్ లో చరణ్ మాస్ హడావుడి మొదలవ్వడం ఖాయం.

# 100 కోట్లకు
# దగ్గరగా త్రిష ప్లానింగ్



గత కొంతకాలంగా సీనియర్ హీరోయిన్స్ కు డిమాండ్ పెరుగుతోంది. ఐదేళ్ల క్రితం వరకు 30 దాటితే సపోర్టింగ్ రోల్స్ తో సర్దుకునే వారు. కానీ ప్రస్తుతం సీనియర్ భామలు 40కి దగ్గరవుతున్నా క్యారెక్టర్ కు తగ్గట్టుగా హీరోలకు జోడిగా కొన సాగుతున్నారు. ఆ లిస్టులో నయన్, త్రిష క్రేజే వేరు. ముఖ్యంగా ఇప్పుడు త్రిషకు ఉన్న డిమాండ్ మామూలుగా లేదు. హీరోయిన్‌గా రెండు దశాబ్దాలు దాటినా రెమ్యునరేషన్ తగ్గలేదు, డిమాండ్ ఆగలేదు. పైగా ఏజ్ పెరిగే కొద్దీ బ్యాంక్ బ్యాంక్ బ్యాలెన్స్ పెరుగుతోంది. లేటెస్ట్ గా త్రిష కృష్ణన్ నెట్ వర్త్ 85 కోట్లు దాటిందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇంకో రెండు సినిమాలు హిట్ అయితే 100 కోట్ల క్లబ్‌లోకి వెళ్లిపోతుందని తెలుస్తోంది. మరి ఈ 'సైలెంట్ సక్సెస్' వెనక అసలు ఫార్ములా ఏంటి అనే వివరాల్లోకి వెళితే.. 1999లో 'జోడి'తో ఎంట్రీ ఇచ్చినప్పుడు ఎవరూ ఊహించి ఉండరు, ఈ అమ్మాయి 2026లో కూడా కోట్లు తీసుకుంటూ లీడ్ రోల్స్ చేస్తుందని. వర్షం, ఘిల్లితో స్టార్ హీరోయిన్ గా మంచి క్రేజ్ అందుకుంది. చాశ్రీంశీ =ఘుం - 30 ఏళ్ల నో కిస్సింగ్ పాలసీ.. బ్రేక్ చేయడం పై కాజోల్ క్లారిటీ! మధ్య మధ్యలో అలా సక్సెస్ చూసిన అమ్మడు హీరోయిన్ గా ఇక కష్టమే అనుకుంటున్న సమయంలో 96తో క్లాస్ ఆడియన్స్‌ని పట్టేసింది. కెరీర్‌లో గ్యాప్ వచ్చిన ప్రతిసారీ 'విన్నైతాండి వరువాయా', 'పొన్నియిన్ సెల్వన్' లాంటి సినిమాతో బౌన్స్ బ్యాక్ అయింది. అంటే ప్రతి ఐదేళ్లకు ఒకసారి తన మార్కెట్‌ని తనే రీసెట్ చేసుకుంటూ వచ్చింది. అందుకే 25 ఏళ్ల తర్వాత కూడా రేసులో ఉంది. ఇప్పుడు త్రిష ఒక్కో ప్రాజెక్ట్‌కి 10 కోట్ల రేంజ్ లో రెమ్యునరేషన్ తీసుకుంటోందని ఇండస్ట్రీ టాక్. లియోకి 5 కోట్లు రెమ్యునరేషన్ దక్కినట్లు గతంలో టాక్ వచ్చింది. అలాగే సినిమాలతో పాటు బ్రాండ్ ఎండార్స్‌మెంట్స్ మరో బిగ్ ఇన్‌కమ్. ఏడాదికి దాదాపు 9 కోట్లు యాడ్స్ నుంచే వస్తున్నాయట. ఇక్కడే త్రిష తెలివి కనిపిస్తుంది. కేవలం స్కిన్ కేర్, బ్యూటీ బ్రాండ్స్ కాకుండా ఫైనాన్స్, జ్యువెలరీ, రియల్ ఎస్టేట్ కంపెనీలకు కూడా బ్రాండ్ అంబాసిడర్‌గా ఉంది. 40 ప్లస్ ఏజ్‌ని లయబిలిటీ కాకుండా అసెట్‌గా మార్చుకుంది. అందుకే బ్రాండ్స్ ఇప్పటికీ ఆమెనే నమ్ముతున్నాయి. - 50 లక్షల నటుడికి కోటిరన్నరతో ప్రమోషన్! సంపాదన ఎంత ముఖ్యమో, దాన్ని ఎక్కడ పెట్టాలో తెలియడం అంతకంటే ముఖ్యం. త్రిష ఆ విషయంలో పక్కా ప్లానింగ్‌తో ఉంది. చెన్నైలో 10 కోట్లకు పైగా విలువ చేసే ఇల్లు ఉందట. అలాగే హైదరాబాద్‌లో కూడా 6 కోట్ల ప్రాపర్టీ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. 15 ఏళ్ల క్రితం కొన్న స్థలాలు ఇప్పుడు మూడు రెట్లు అయ్యాయి. మెర్సిడెస్, బీఎండబ్ల్యూ కార్స్ కలెక్షన్ తో ఆమె లెక్క 4 కోట్లు. ఇవన్నీ కేవలం షో కోసం కాదు. స్టార్ ఇమేజ్‌ని కాపాడుకుంటూనే లాంగ్ టర్మ్ వెల్త్ క్రియేట్ చేసుకునే మార్గాలని చెప్పవచ్చు. సినిమా ఫీజుని నేరుగా ల్యాండ్‌లోకి మళ్లించడం వల్లే నెట్ వర్త్ స్టడీగా పెరిగింది. హిట్స్ ఉన్నప్పుడు దాచుకోవడం, ఫ్లాప్స్ వచ్చినప్పుడు ప్యానిక్ కాకపోవడం, ట్రెండ్ మారిన ప్రతిసారీ తనని తాను మార్చుకోవడంతో అమ్మడు ఇంతకాలం ఇండస్ట్రీలో నిలబడింది అని చెప్పవచ్చు. అందుకే 1999 బ్యాచ్ హీరోయిన్స్ అందరూ సైడ్ అయిపోయినా, త్రిష మాత్రం 100 కోట్ల మార్క్‌కి దగ్గరగా వచ్చింది. స్టార్‌డమ్ టెంపరరీ, కానీ స్మార్ట్ ప్లానింగ్ పర్మనెంట్ అని ప్రూవ్ చేసింది. ఇక ఈ స్టార్ హోదాను అమ్మడు ఇంకా ఎంత కాలం కొనసాగిస్తుందో చూడాలి.



# పడిక్కల్ అర్ధసెంచరీ
# గుజరాత్‌పై బెంగళూరు గెలుపు

## - సాయి సుదర్శన్ సెంచరీ వృధా

**బెంగళూరు:** చిన్నస్వామి స్టేడియంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ) హవా మరోసారి కొనసాగింది. గుజరాత్ టైటాన్స్ ఓపెనర్ సాయి సుదర్శన్ శతకంతో మెరవడంతో ఆ జట్టు 205పరుగుల భారీస్కోర్ నమోదు చేసినా.. ఆ లక్ష్యాన్ని బెంగళూరు జట్టు మరో 7బంతులు మిగిలి ఉండగానే ఛేదించింది. కోహ్లి(81), పడిక్కల్(55)కి తోడు చివర్లో కృనాల్ పాండ్యా(23నాటౌట్) బ్యాటింగ్‌లో మెరిసారు. బేథెల్(14) నిరాశపరిచినా.. కోహ్లి-పడిక్కల్ కలిసి 2వ వికెట్‌కు 117పరుగులు జతచేశారు. ఆ తర్వాత బ్యాటర్లు నిరాశపరిచినా.. కృనాల్ పాండ్యా(23నాటౌట్) మ్యాచ్‌ను ముగించాడు. గుజరాత్ బౌలర్లు రషీద్ ఖాన్‌కు రెండు, హోల్డర్, సిరాజ్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ కోహ్లికి లభించింది. ఈ గెలుపుతో బెంగళూరు జట్టు 10 పాయింట్లతో 2వ స్థానానికి ఎగబాకింది. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ బ్యాటర్లు ఆకాశమే హద్దుగా చెలరేగి ఆడారు. ముఖ్యం గా సాయి సుదర్శన్ కేవలం 58 బంతుల్లో 11ఫోర్లు, 5సిక్సర్ల సాయంతో శతకంతో మెరిసాడు. దీంతో టాస్ ఓడి తొలిగా బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 3వికెట్ల నష్టానికి 205పరుగుల భారీస్కోర్ చేసింది. చిన్నస్వామి స్టేడియం వేదికగా ఆర్సీబీ బౌలర్లను దీటుగా ఎదుర్కొన్న సుదర్శన్, తన మెరుపు ఇన్నింగ్స్‌తో గుజరాత్ జట్టు భారీ స్కోరు సాధించడంలో కీలక పాత్ర పోషించాడు. టాస్ గెలిచిన ఆర్సీబీ కెప్టెన్ బౌలింగ్ ఎంచుకున్నాడు. అయితే, గుజరాత్ ఓపెనర్లు సాయి సుదర్శన్, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఆరంభం నుంచే దూకుడుగా ఆడారు. వీరిద్దరూ ఆర్సీబీ బౌలర్లకు ఎలాంటి అవకాశం ఇవ్వకుండా




పరుగుల వరద పారించారు. వీరిద్దరూ తొలి వికెట్‌కు 128 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. 32 పరుగులు చేసిన కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఔటైనా.. సుదర్శన్ తన జోరు కొనసాగించాడు. సెంచరీ చేసిన సాయి సుదర్శన్‌ను వెంటనే హేజిల్‌వుడ్ బౌలింగ్‌లో అతడికే క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. ఆ తర్వాత వచ్చిన జోస్ బట్లర్(25), చివర్లో వాషింగ్టన్ సుందర్(19), జాసన్ హోల్డర్(23) వేగంగా రాబట్టారు. దీంతో గుజరాత్ 200కు పైగా పరుగులు చేసింది. ఆర్సీబీ బౌలర్లలో భువనేశ్వర్, హేజిల్‌వుడ్, సుయాశ్ శర్మ తలో వికెట్ పడగొట్టారు.

స్కోర్‌బోర్డు(సంక్షిప్తంగా)...
గుజరాత్ టైటాన్స్ : 205/3 (20 ఓవర్లలో)
సాయి సుదర్శన్ (100), గిల్ (32); భువనేశ్వర్ కుమార్ (1/31), హేజిల్‌వుడ్ (1/40
బెంగళూరు : 206/5 (18.5ఓవర్లలో)
కోహ్లి (81), పడిక్కల్(55); రషీద్ ఖాన్ (2/49)
ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ : కోహ్లి

# స్టార్క్, కమిన్స్ లకు లైన్ క్లియర్



**హైదరాబాద్:** ఆస్ట్రేలియా ఆటగాళ్లు పాట్ కమిన్స్, మిఛెల్ స్టార్క్ లకు లైన్ క్లియర్ అయ్యింది. ఆ ఇద్దరు ఆటగాళ్లకు ఆ దేశ క్రికెట్ బోర్డు 'నో అబ్జెక్షన్ సర్టిఫికెట్-(ఎన్ఒసి)లను జారీ చేసింది. దీంతో ఇషాన్ కిషన్ సారథ్యంలో సన్‌రైజర్స్ హైదరాబాద్, ఢిల్లీ క్యాపిటల్స్ జట్లకు భారీ ఊరట లభించింది. రెగ్యులర్ సారథి పాట్ కమిన్స్ ఎస్ఆర్‌హెచ్ శిబిరంలో చేరాడు. ఏప్రిల్ 25న రాజస్థాన్ రాయల్స్‌తో మ్యాచ్‌లో ఆడటం ఖాయంగానే కనిపిస్తోంది. ఈ క్రమంలో కెప్టెన్సీ మార్పుపై పెద్ద చర్చే సాగుతోంది.

**రాజస్థాన్‌తో పోరుకు స్టార్క్:** గాయం నుంచి కోలుకుని ఫిట్‌నెస్ సాధించిన ఆసీస్ స్టార్ మిచెల్ స్టార్క్‌కు ఆ దేశ క్రికెట్‌బోర్డు క్లియరెన్స్ ఇచ్చింది. ఎన్వోసీని జారీ చేస్తూ ప్రకటన వెలువడిన వెంటనే స్టార్క్ భారత్‌కు బయల్దేరాడు. దీంతో ఢిల్లీ క్యాపిటల్స్ శిబిరం మరింత దుర్భేద్యంగా మారింది. బౌలింగ్‌లేమితో సతమతమౌతున్న ఢిల్లీ స్టార్క్ రాకతో మరింత పటిష్ఠంగా తయారైంది. మే 1న రాజస్థాన్ రాయల్స్‌తో మ్యాచ్‌నాటికి జట్టుతో చేరతాడని సమాచారం.

# మంగళగిరిలో
# టాటా ఐపిఎల్ ఫ్యాన్ పార్క్

**మంగళగిరి (గుంటూరు జిల్లా) :** ఐపిఎల్ 2026 సీజన్ సందర్భంగా బిసిసిఐ ఏర్పాటు చేస్తున్న టాటా ఐపిఎల్ ఫ్యాన్ పార్క్‌లలో భాగంగా మంగళగిరిలో ఈ నెల 25, 26 తేదీల్లో టిడ్కో మెగా పార్కులో భారీ స్థాయిలో ఐపిఎల్ ఫ్యాన్ పార్క్‌ను నిర్వహించనున్నట్లు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ గౌరవ సెక్రటరీ, ఎంపి సాన సతీష్ తెలిపారు. ఐపిఎల్ ఫ్యాన్ పార్క్ నిర్వహణ ఏర్పాట్లపై టిడ్కో మెగా పార్క్ వద్ద శుక్రవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ చొరవతో మంగళగిరిలో ఈ ప్రత్యేక కార్యక్రమం జరుగుతుందని వెల్లడించారు. రెండు రోజుల పాటు నాలుగు ఐపిఎల్ మ్యాచ్‌లను భారీ ఎల్ఇడి స్క్రీన్‌లపై ప్రత్యక్ష ప్రసారం ద్వారా అభిమానులు వీక్షించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వివరించారు. ఫ్యాన్ పార్క్‌లో ప్రవేశం పూర్తిగా ఉచితమని, స్టేడియం తరహా అనుభూతి కలిగించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. భారీ స్క్రీన్‌పై మ్యాచ్‌లతో పాటు, అక్కడే ఉన్న ప్రేక్షకులను కూడా లైవ్‌లో చూపించే ప్రత్యేక సదుపాయం కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఫ్యాన్ పార్క్‌లో ఫుడ్ స్టాల్స్, మ్యూజిక్ ప్రోగ్రామ్స్, చిన్నారుల కోసం ప్రత్యేక ఆట స్థలాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కుటుంబ సమేతంగా వచ్చి ఆనందించేలా అన్ని సౌకర్యాలూ కల్పిస్తున్నామని చెప్పారు. మంగళగిరిని అంతర్జాతీయ స్థాయి 'స్పోర్ట్స్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'గా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉన్నామన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం..

- నాయుడుపేట ప్రజా దర్బార్‌లో ఎమ్మెల్యే డా. నెలవల విజయశ్రీ స్పష్టం
- అనారోగ్య బాధితులకు రూ.7.02 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ
- పీజీఆర్ఎస్‌లో 110 వినతులు స్వీకరణ..
- వేగవంతమైన పరిష్కారానికి అధికారులకు కఠిన ఆదేశాలు
-పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని హామీ



**నాయుడుపేట – సూర్య వాస్తవం:** ప్రజల సమస్యలను వేగంగా, పారదర్శకంగా పరిష్కరించడం ప్రభుత్వ ప్రాథమిక బాధ్యతగా భావిస్తున్నామని సూళ్లూరుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ పేర్కొన్నారు. శుక్రవారం నాయుడుపేట ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఆమె పాల్గొని, ప్రజల సమస్యలను నేరుగా స్వీకరించి, సంబంధిత అధికారులతో చర్చించి తక్షణ చర్యలకు మార్గనిర్దేశం చేశారు. ప్రజలతో మమేకమై వారి బాధలను తెలుసుకోవడం ద్వారా పరిపాలనలో నూతన మార్పులు తీసుకురావచ్చని పేర్కొన్న ఎమ్మెల్యే, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిజమైన అర్హుల దాకా చేరేలా కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నామని వివరించారు.

ఈ సందర్భంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న 14 మంది నిరుపేద కుటుంబాలకు మొత్తం రూ.7,02,840 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) చెక్కులను ఆమె అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పేదల ఆరోగ్యం, ఆర్థిక భద్రత ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, ఇలాంటి సహాయ కార్యక్రమాలు వారికి నూతన ఆశలను నింపుతాయని తెలిపారు. అనంతరం నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్ రీడ్రెసల్ సిస్టమ్ (గ్రా+=ా) కార్యక్రమంలో ప్రజల నుండి విస్తృతంగా స్పందన లభించింది. మొత్తం 110 వినతులు నమోదు కాగా, వాటిలో రెవెన్యూ శాఖకు సంబంధించినవి 36, ఎంపీడీవో పరిధిలోని సమస్యలు 21గా ఉన్నాయని అధికారులు వివరించారు. మున్సిపల్, హౌసింగ్, విద్యుత్ శాఖలకు సంబంధించిన అనేక సమస్యలు కూడా ప్రజలు తెలియజేశారు. ప్రతి వినతిని అత్యంత ప్రాధాన్యంతో పరిశీలించి, నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని ఎమ్మెల్యే స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే విజయశ్రీ మాట్లాడుతూ, సూళ్లూరుపేట నియోజకవర్గంలో ప్రతి వారానికి ఒక గ్రామంలో ప్రజా దర్బార్ నిర్వహించడం ద్వారా ప్రజలకు నేరుగా సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు నియోజకవర్గ స్థాయిలో అందిన 850 అర్జీలలో 527 సమస్యలను పరిష్కరించామని, మిగిలిన వాటిని కూడా త్వరితగతిన పరిష్కరించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అమలవుతున్న "సూపర్ సిక్స్" పథకాలు ప్రజల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకొస్తున్నాయని ఎమ్మెల్యే అన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇళ్ల స్థలాలు కల్పించేందుకు కట్టుబడి ఉన్నామని, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతున్నామని వివరించారు.నియోజకవర్గంలో కోట్లాది రూపాయల వ్యయంతో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు నిర్మించడం ద్వారా గ్రామీణ జీవన ప్రమాణాలు మెరుగు పడుతున్నాయని పేర్కొన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం ఇస్తూ, ప్రజలకు శాశ్వత ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు ఆమె స్పష్టమైన సూచనలు చేశారు. అలాగే గిరిజనులు, ఎస్టీ వర్గాల ప్రజలకు ఆధార్, రేషన్ కార్డులు వంటి మౌలిక పత్రాలు అందేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఎంపీడీవోకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్ రఫీ, జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఉయ్యాల ప్రవీణ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గోను బాబు, ఏఎంసీ ప్రతినిధులు, వివిధ గ్రామాల నాయకులు, అధికారులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.ప్రజా దర్బార్ ద్వారా ప్రభుత్వాన్ని ప్రజల దరి చేరవేసే ప్రయత్నం జరుగుతోందని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే దిశగా మరింత కృషి కొనసాగుతుందని ఎమ్మెల్యే విజయశ్రీ స్పష్టం చేశారు.





## గ్రామ సచివాలయాలతో
# పంచాయతీరాజ్ వ్యవస్థకు బలం

**- జెడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ**





**అనంతపురం–సూర్య వాస్తవం:** గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాధించే దిశగా ముఖ్యమంత్రి హోదాలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గ్రామ సచివాలయ వ్యవస్థను అమలులోకి తెచ్చారని, దీంతో పంచాయతీరాజ్ వ్యవస్థకు మరింత బలం చేకూరిందని ఉమ్మడి జెడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను మరింత సమర్థవంతంగా వాడుకొని, ప్రజా సంక్షేమం దిశగా కొనసాగాలని ఆమె ఆకాంక్షించారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని అనంతపురంలోని జిల్లా పరిషత్ క్యాంపస్‌లో గల డీపీఆర్సీ భవన్‌లో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమానికి జెడ్పీ చైర్ పర్సన్ గిరిజమ్మ, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆ తరువాత నిర్వహించిన సభలో ఆమె తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. సమాజంలో ఏ ఒక్కరూ పేద వారుగా మిగిలిపోకూడదన్న ఉద్దేశంతో అనేక సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేసినట్లు గుర్తు చేశారు. ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు ప్రజలకు మరింత చేరువ చేయాలన్న దృఢ సంకల్పంతో మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థలో కీలకమైన గ్రామ స్థాయి వ్యవస్థను పటిష్టం చేసేందుకు గ్రామ సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి, అన్ని శాఖల అధికారులను అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టినట్లు వివరించారు. దీంతో ప్రజల ముంగిటకు పాలనను తీసుకెళ్లి, గ్రామ స్వరాజ్య స్థాపనకు నాంది పలికారన్నారు. భౌగోళికంగా పెద్ద జిల్లాగా గుర్తింపు పొందిన ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా ప్రకృతిపరంగా కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా వర్షపు నీటిని ఒడిసి పట్టుకోవడం, చెరువులను పునరుద్ధరించి నీటిని నింపడం, గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడం, గ్రామసభలు నిర్వహించి ప్రజలను భాగస్వామ్యులు చేయడం ద్వారా మెరుగైన ఫలితాలు, అభివృద్ధి సాధించే దిశగా పంచాయతీరాజ్ అధికారులు మరింత చొరవ చూపాలని కోరారు. గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చిన తాను జెడ్పీ చైర్ పర్సన్ స్థాయికి ఎదిగి, పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో సేవలందించే భాగ్యం లభించడం గర్వంగా ఉందన్నారు.

**గ్రామీణులు..స్వచ్ఛమైన మనస్సు కలవారు: ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ**

పంచాయతీరాజ్ వ్యవస్థ అంటే పల్లె సీమలు. పల్లెలు ఎంత స్వచ్ఛతగా ఉంటాయో, అక్కడ నివసించే వారి మనస్సులు కూడా అంతే స్వచ్ఛంగా ఉంటాయి. వారికి కష్టపడటం తప్ప మరొకటి తెలియదు. పంచాయతీరాజ్ శాఖలో క్షేత్రస్థాయిలో పని చేసే ప్రతి ఉద్యోగి పల్లె ప్రజల ఆశీస్సులు తీసుకోండి అంటూ అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ అన్నారు. పల్లెల్లో పని చేసే భాగ్యం అందరికీ రాదని, మీ వరకు వచ్చిందంటే అదృష్టంగా భావించాలని ఉద్యోగులనుద్దేశించి ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం అనేక రకాల పథకాలు విజయవంతంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. వాటి అమలుతో గ్రామాల రూపురేఖలు మారిపోవాలని కోరారు. అదంతా మీ చేతుల్లోనే ఉంటుందంటూ పేర్కొన్నారు. అంతకు ముందు డీడీఓలు, ఎంపీడీఓలు, పంచాయతీ కార్యదర్శులు తమ అభిప్రాయాలు తెలిపారు. అనంతరం వివిధ హోదాల్లో ఉత్తమ సేవలందించిన 40 మంది ఉద్యోగులకు జెడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, ఎంపీ లక్ష్మీనారాయణ అవార్డులు అందజేశారు. పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు పూలమాలలు వేసి, శాలువలతో సత్కరించారు. కార్యక్రమంలో సీఈఓ నాగరాజనాయుడు, డిప్యూటీ సీఈఓ లక్కిరెడ్డిపల్లె వెంకటసుబ్బయ్య, డీడీఓలు కొండన్న, శివలలిత, జీఎస్ డబ్ల్యూ జిల్లా కో-ఆర్డినేటర్ నరసారెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పోలీసుల క్రమశిక్షణ పెంపొందించడానికి పోలీస్ పరేడ్

**- అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా**





**అనంతపురం క్రైమ్ – సూర్య వాస్తవం :** అనంతపురం ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ (ఏ ఆర్ ) విభాగంలో శుక్రవారం స్టాఫ్ పరేడ్ పురస్కరించుకుని స్థానిక పోలీస్ పరేడ్ మైదానంలో ఏ.ఆర్ సిబ్బందికి సెరిమోనియల్ పరేడ్ ప్రాక్టీస్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ పి. జగదీష్, ఆదేశాల మేరకు... ఏఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా పరేడ్‌ను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఏఆర్ సిబ్బంది శ్రద్ధగా పాల్గొని పరేడ్ విధానాలు, క్రమశిక్షణ, అడుగుల సరళి మరియు ఆదేశాలకు అనుగుణంగా కదలికలను సాధన చేశారు. అలాగే పోలీస్ జాగిలాల విన్యాసాలకు సంబంధించి ప్రత్యేక సాధన కూడా నిర్వహించారు. ఈ ప్రాక్టీస్ ద్వారా సిబ్బందిలో శారీరక దృఢత్వం, సమన్వయం మరియు సేవా నైపుణ్యాలు మరింత మెరుగుపడతాయని ఏ.ఆర్ అదనపు ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, ఆర్ ఐ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ల డ్రైవింగ్ చేస్తే తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు

**- అనంతపురం జిల్లా పోలీస్ హెచ్చరిక**





**అనంతపురం క్రైమ్ – సూర్య వాస్తవం :**మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని, అలా చేస్తే వారి తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రతపై పోలీసుల చర్యలు చేపట్టారు.ముఖ్యంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. రోడ్డు సేఫ్టీ ఉల్లంఘనలపై చర్యలు తీసుకోవడంతో పాటు రోడ్డు భద్రతపై అవగాహన చేశారు.పోలీస్ అధికారులు మాట్లాడుతూ, రోడ్డు భద్రతా నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా వాహనదారులకు పలు ముఖ్యమైన సూచనలు చేశారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఇది ప్రాణాలను కాపాడుతుందని వివరించారు.వేగంగా, అతిగా లోడ్ చేసి వాహనాలు నడపడం ప్రమాదకరమని, దీనివల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు.మద్యం సేవించి వాహనాలు నడపడం అత్యంత ప్రమాదకరమని, డ్రంకెన్ డ్రైవ్‌పై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించి సురక్షిత ప్రయాణాలు చేయాలని పోలీసులు కోరారు.

# ఘనంగా మజ్జిగ పంపిణీ

**అనంతపురం – సూర్య వాస్తవం :**అనంతపురం పట్టణంలో శ్రీవారి సేవకులు ఆళ్లగడ్డ రాము ఆధ్వర్యంలో ఆర్ ఆర్ క్యాటరింగ్ వారి సహాయ సహకారంతో 1000 మంది కి మజ్జిగ పంపిణీ కార్యక్రమం జరిగింది. శ్రీవారు సేవకులు ఆలయ కమిటీ సభ్యులు వారి చేతుల మీదుగా శుక్రవారం నుండి ఆదివారం వరకు ఈ పంపిణీ ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ రాము మాట్లాడుతూ.... గత తొమ్మిది సంవత్సరాలు నుండి మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టామని అందులో భాగంగా 3 రోజులు మజ్జిగ పంపిణీ చేయడం సంతోషంగా ఉందని తెలిపారు.



PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS ADDRESS : # DOOR NO-4-29-A-19-12-, DONTHI STREET, MADANAPALLI, ANNAMAYYA, CHITTOOR, ANDHRA PRADESH - 517325. CELL : 9948461699 ( ASSOCIATE EDITOR -Mohammad Shafi Ahamad )

# విద్యలో రాణించినప్పుడే మంచి గుర్తింపు

## - జి సి డి ఓ అనిత



**కదిరి సూర్య వాస్తవం:** విద్యార్థులు విద్యలో రాణించినప్పుడే మంచి గుర్తింపు వస్తుందని శ్రీ సత్య సాయి జిల్లా సమగ్ర శిక్ష జి సి డి ఓ అనిత పేర్కొన్నారు. శుక్రవారం వీవర్స్ కాలనీలోని మున్సిపల్ ఉన్నత పాఠశాలలలో ఆటోమోటివ్ వృత్తి విద్యా విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జీసీడీవో అనిత హాజరయ్యారు. అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె. శైలజ వృత్తి విద్య సమన్వయకర్త నరేంద్ర మరియు సైన్స్ ఉపాధ్యాయులు వజ్ర నరసింహా రెడ్డి మరియు సోషల్ టీచర్ దశరథ కార్యక్రమానికి విశిష్టతను తీసుకువచ్చారు. ఈ సందర్భం గా జిసిడిఓ అనిత మాట్లాడుతూ విద్యార్థులు విద్యలో బాగా రాణించినప్పుడే సమాజంలో గుర్తింపు ఉంటుందని పేర్కొన్నారు అదేవిధంగా తల్లిదండ్రులకు చదువు చెప్పిన గురువులకు కూడా మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చిన వారు అవుతారని సూచించారు. ఇంటర్న్‌షిప్ పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు మరియు వృత్తి విద్యకు సంబంధించిన కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ప్రాక్టికల్ నైపుణ్యాలు పెంపొందించడంతో పాటు భవిష్యత్తు ఉపాధి అవకాశాలకు దోహదం చేస్తుందని అతిథులు తెలిపారు. వృత్తి విద్య ఉపాధ్యాయులు విజయ్ కుమార్, వినోద్ కుమార్ మరియు పవన్ వీరేంద్ర చేసిన సేవలను ప్రత్యేకంగా ప్రశంసిస్తూ వారికి అభినందనలు తెలిపారు. విద్యార్థులను సమర్థంగా తీర్చిదిద్దడంలో వారి కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో పాఠశాల సిబ్బంది అందరూ సహకరించారు. చివరగా అతిథులు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ, వృత్తి విద్యను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా భూమికి పునర్జీవం

## జిల్లా ప్రకృతి వ్యవసాయ ఎన్ ఎఫ్ ఏ శ్రీనాథ్ రెడ్డి





**లింగాల సూర్య వాస్తవం:** పుడమితల్లికి పి ఎమ్ డి ఎస్ విధానంతోనే ఆరోగ్యం పదిలం,అని ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా భూమికి పునర్జీవం లభిస్తుందనిజిల్లా ప్రకృతి వ్యవసాయ ఎన్ ఎఫ్ ఏ శ్రీనాథ్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారంలింగాల మండలం చిన్నకూడాలా గ్రామాలలో ప్రకృతి వ్యవసాయ కార్యక్రమం లో భాగంగా జిల్లా ప్రకృతి వ్యవసాయ ఎన్ ఎఫ్ ఏ శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత పంటల రసాయన వ్యవసాయం వలన భూమి సారాన్ని కోల్పోయి నిస్సారంగా మారిపోయింది కాబట్టి అందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా భూమికి పునర్జీవం పోయటానికి పి ఎమ్ డి ఎస్ కోసం ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్(25 రకాల విత్తనాలు)(15 కిలోలు '1 'ఎకరానికి )(నవధాన్యాలు) పద్ధతులలో ప్రతి ఒక్క రైతు తనకున్న పొలంలో రుతుపవనాల కంటే ముందుగా ఖాళీగా ఉన్న బీడు భూములన్నీ కూడా నవధాన్యాలను విత్తుకొని వాటిని 65 రోజుల పూత దశలో పశువులకు మేతగా ఉపయోగించి మిగిలిన వ్యర్థ పదార్థాన్ని భూమిలోకి కలయిదున్నుకోవాలి భూమి సారవంతం పెరిగి ప్రధాన పంటకు కావాల్సిన అన్ని రకాల సూక్ష్మ స్థూల పోషకాలు అందిస్తాయి జయలక్ష్మి ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రం నందు 150 కిట్లు తయారుచేయడం,రైతులకు అందుబాటులో ఉంచడం జరిగింది కావాల్సిన రైతులు తీసుకువెళ్లాలని కోరుచున్నాము, మండల ఎంటి భాస్కరరెడ్డి ,మాట్లాడుతూ ఇలాంటి పద్ధతులు వాడడం వల్ల భూమికి కావాల్సిన పోషకాలను అందిస్తూ మరియు పెట్టుబడిని తగ్గించుకుని మంచి దిగుబడి పొందవచ్చని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పిఆర్పి . జయనాయక్, డి ఎం ఎం టి. యామిని లత,మండల ఏపీ సీ ఎన్ ఎఫ్ సిబ్బంది మరియు రైతులు పాల్గొనడం జరిగింది

# గ్రామ స్వరాజ్యంతో దేశాభివృద్ధి సాధ్యం

## - మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్ఎండి ,షఫీ నాయక్



**లక్కిరెడ్డిపల్లి సూర్య వాస్తవం:** గ్రామ స్వరాజ్యం తోనే దేశ అభివృద్ధి సాధ్యమని లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ ఎస్ ఎండి షఫీ నాయక్ పేర్కొన్నారు. లక్కిరెడ్డిపల్లి గ్రామ సచివాలయంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్ఎండి షఫీ నాయక్ మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యం తోనే దేశాభివృద్ధి సాధ్యమని ప్రజల భాగస్వామ్యంతో గ్రామాలు అభివృద్ధి చెందాలని గ్రామపంచాయతీ కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వామ్యం కావాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి రెడ్డయ్య గ్రామపంచాయతీలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు భవిష్యత్తులో జరగబోవు లక్ష్యాలను మరియు పంచాయతీరాజ్ సంస్థల ప్రాధాన్యత ప్రజలకు వివరించారు. భారత రాజ్యాంగంలో 73వ రాజ్యాంగ సవరణ ద్వారా 1992లో స్థానిక స్వపరిపాలనకు రాజ్యాంగ హోదా కల్పించిందని అన్నారు. గ్రామ మండల జిల్లా స్థాయిలో మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థను ఏర్పాటు చేశారని మహిళలకు 33% రిజర్వేషన్ ఎస్సీ ఎస్టీ వర్గాలకు ఆయా జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్ కల్పించారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచయతీ కార్యదర్శి సుబ్బారెడ్డి మైనార్టీ నాయకులు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు రాజుమండల తెలుగు యువత అధ్యక్షులు కొలిమి పకీరయ్య సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు


## లక్కిరెడ్డిపల్లి లో పోషణ పక్వాడా కార్యక్రమం



**లక్కిరెడ్డిపల్లి- సూర్య వాస్తవం న్యూస్:** ఏప్రిల్ 9 నుండి ఏప్రిల్ 23 వరకు జరిగే పక్షోత్సవాల కార్యక్రమంలో భాగంగా లక్కిరెడ్డిపల్లి ప్రాజెక్టు పరిధిలోని లక్కిరెడ్డిపల్లి మండలం లో సిడిపిఓ జహరాబి ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మనిషి జీవితంలో మొదటి ఆరు సంవత్సరాలు చాలా ప్రాధాన్యత కలిగి ఉంటాయని తెలిపారు. మొదటి రెండు సంవత్సరాల లోపల ఉన్న బృహద్ దశలో మెదడు చురుకుగా పని చేస్తుందని తెలిపారు. వెయ్యి రోజుల సంరక్షణ గురించి మాట్లాడుతూ గర్భవతి అయినప్పటి నుంచి బిడ్డకు రెండు సంవత్సరాలు వచ్చేంతవరకు వెయ్యి రోజుల సంరక్షణగా పరిగణించాలని తెలిపారు. తల్లి బిడ్డ సంరక్షణలో భాగంగా బిడ్డకు తల్లి పాలు ఇవ్వడం నుంచి పోషణ ఆహారం ఇవ్వాలని తెలియజేశారు. ఈ విధంగా చేయడం వలన బిడ్డ ఆరోగ్యంగా ఎదుగుదల బాగుంటుందని తద్వారా ఆ బిడ్డ ఆరు సంవత్సరాల లో మెదడు బాగా అభివృద్ధి చెందుతుందని ఈ విధంగా గర్భంలో ఉన్నప్పటి నుంచి ఆరు సంవత్సరాల పిల్లలకి ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్లు డాద్బి, రూపా లక్ష్మి, అరుణ, హుస్సేన్ అమ్మ,అంగన్వాడీ టీచర్లు మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## చౌడేశ్వరికి సుప్రభాత సేవ విశేష పూజలు అభిషేకాలు

### కుంకుమార్చన ,మహా మంగళహారతులు



**పులివెందుల సూర్య వాస్తవం:** పులివెందుల పట్టణంలోని బ్రాహ్మణపల్లి రోడ్డు చౌడమ్మ వీధిలో కొలువైన శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవస్థానంలో అమ్మవారికి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. శుక్రవారము పురస్కరించుకుని ఉదయస్తమాన ఆలయ ప్రధాన అర్చకులు ప్రవీణ్ స్వామి ఆధ్వర్యంలో అమ్మవారికి సుప్రభాత సేవ విశేష పంచామృతాభిషేకం,కుంకుమార్చన ,మహా మంగళహారతి తదితర పూజా కైంకర్యాలు అనంతరం అమ్మవారు విశేష పూల అలంకారంలో చౌడేశ్వరి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. భగలాముఖి అమ్మవారి జయంతి సందర్భముగా ప్రత్యేకించి ఆలయున ఉదయం 10.30 నిమిషములకు రాహుకాల దీపాలు, కూష్మాండ గుమ్మడి కాయ, కొబ్బరికాయ పసుపురంగు దీపాలు వెలిగించి రాహుకాల పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భముగా ఆలయ నిర్వాహకులు రాజేంద్రప్రసాద్ ,అర్చకులు ప్రవీణ్ స్వామి మాట్లాడుతూ ఈరోజు అష్టమి భగలాముఖి అమ్మవారి జయంతి కావడంతో అమ్మవారిని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పసుపు కుంకుమార్చన మొక్కుబడి సమర్పించి తమ మొక్కులు చెల్లించుకోవడం జరుగుతుందన్నారు. ప్రత్యేకించి ఆది,మంగళ,శుక్రవారములు,అష్టమి,పౌర్ణమి,అమావాస్య రోజున అమ్మవారికి 108 ప్రదక్షిణములు చేసి నమస్కరించిన యెడల కోరిన కోరికలు తీరుతాయని భక్తుల అపారమైనటువంటి నమ్మకము. ఆలయ ప్రాంగణం మొత్తము అమ్మవారి నామస్మరణతో మార్మోగాయి. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసినటువంటి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు ,భక్తదులందరూ పాల్గొన్నారు

## పామిడి సి హెచ్ సి లో రోగులకు

### ఉచిత చల్లని నీటి సౌకర్యం కల్పించిన చిలకల రాజగోపాల్



**పామిడి -సూర్య వాస్తవం:** పామిడి ప్రభుత్వ వైద్యశాలలో రోగులు మంచినీటి కోసం ఇబ్బందులను గమనించిన వైద్యశాల కమిటీ మెంబర్ చిలకల రాజగోపాల్ వాటర్ కూలర్నును తన సొంత నిధులతో ఆర్ ఓ నీటి సౌకర్యంన్ని శుక్రవారం మెడికల్ ఆఫీసర్ మహేష్ కుమార్ చేత ప్రారంభించారు. ఆసుపత్రి కమిటీ సభ్యులు చిలకల రాజగోపాల్ వైద్యశాలకు వచ్చే పేదలు బాటిళ్ల కొనుగోలు చేసే నీటిని త్రాగుతున్న వారిని చూసి ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఆస్పత్రికి వచ్చే రోగులు ఇబ్బంది కలగకుండా మంచినీటి సౌకర్యాన్ని కల్పించారు ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### చెన్నూరులో దాడి ఘటన

## రౌడీ షీటర్ అరెస్ట్

**సూర్య వాస్తవం - చెన్నూరు:** చెన్నూరు టౌన్ సరస్వతి నగర్‌లో దాడి ఘటన చోటుచేసుకుంది. ఈ నెల 17వ తేదీ రాత్రి సుమారు 10 గంటల సమయంలో ఆశ్రమం సమీపంలో సరస్వతి నగర్‌కు చెందిన మాలేపాటి వెంకట కిరణ్ కుమార్‌పై దాడి జరిగినట్లు పోలీసులు తెలిపారు. అదే ప్రాంతానికి చెందిన రౌడీ షీటర్ గంధం నాగరాజు అలియాస్ చిన్నచిలక కట్టెతో తలపై కొట్టి గాయపరిచినట్లు వెల్లడించారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో నిందితుడు గంధం నాగరాజు అలియాస్ చిన్నచిలకను శుక్రవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు

### పేదల సంక్షేమం, సమాజ హితం, వరప్రసాద్ అభిమతం

## మాజీ మున్సిపల్ చైర్మన్ వర ప్రసాద్ ని ఘనంగా సన్మానించిన,డా. బత్తల హరిప్రసాద్



**పులివెందుల సూర్య వాస్తవం:** పేదల సంక్షేమాన్ని, సమాజ హితాన్ని తన అభిమతంగా మార్చుకొని ప్రజా ప్రతినిధిగా డాక్టర్ వరప్రసాద్ అందించిన సేవలు విశిష్టమైనవని స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ బత్తల హరిప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం పులివెందులలో పులివెందుల మాజీ మున్సిపల్ చైర్మన్ వరప్రసాదని వారి స్వగృహం నందు డాక్టర్ హరిప్రసాద్ బృందం మర్యాదపూర్వకంగా కలిసి పూల మాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరప్రసాద్ ప్రజా ప్రతినిధిగా తన నేపథ్యం ప్రారంభమైనప్పటి నుండి నేటి వరకు పేద ప్రజల సంక్షేమానికి మరియు సమాజ హితానికి తన సేవలు అవసరమైన ప్రతి చోట నేనున్నానంటూ ఆయన అందించిన సేవలు పేద ప్రజల సేవ పట్ల ఆయనకున్న అంకితభావానికి నిదర్శనమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డా. బత్తల హరిప్రసాద్,స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్,ఉ రాయదుర్గం నియోజకవర్గ పరిశీలకులు, మాజీ కౌన్సిలర్ ఖాతిబ్ షబ్బీర్, కాంట్రాక్టర్ బాబా, జకీర్, రఘు,కిరణ్, తదితరులు పాల్గొన్నారు.